# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్ ।
జయావహం జపేన్నిత్యమక్షయ్యం పరమం శుభమ్ ।




**TFAS, C/O Dr. Bhavaraju**
**1061 VAIL ROAD**
**PARSIPPANY, NJ 07054**



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ



**FEBRUARY 1993**



**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

**************************
సంపుటి:10 ఫిబ్రవరి 1993 సంచిక: 2
**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
P: (201) 423-4444
F: (201) 423-4459

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Lakshmi Karra
(908) 906-8950

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mangala Gouri Manikonda
(609) 275-7045

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


Illumine us with your glorious splendour,
O divine Dawn! Enrich and lengthen our lives,
O Goddess full of grace! Grant us fulfilment
And knowledge, strength and health in abundance
- From 'Hymn to the Dawn', Rigveda

## మామాట

గతనెల మామాటలో తెలుగుజ్యోతి ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిందన్నాం – కాదు – పదో సంవత్సరం వచ్చింది. తప్పుగా వ్రాసినందుకు క్షంతవ్యుణ్ణి.

గత 12 నెలలుగా విజన్‌వారి సాఫ్ట్‌వేర్‌తో అందమైన తెలుగులిపిని కూడబరచి ప్రచురిస్తున్నాం. ఈ లిపిని కంప్యూటర్‌లో ఎక్కించడానికి భారతీ భావరాజుగారు ఎంతో సహాయం చేయగా అప్పుడప్పుడు శ్రీనివాసరావు కలశపూడిగారుకూడా దోహదం చేస్తున్నారు. చాలామంది ఏదైనా చెప్పండి సహాయం చేస్తామంటున్నారుగానీ, క్రియారూపకంగా ఎవరూ ముందుకు రావడంలేదు. ఈ ప్రోగ్రాము వాడవలెనంటే IBM AT Compatible Computer with atleast 2MB Memory, VGA Card) ఉండాలి. తరువాత నేర్చుకోవడానికి ఓపిక, టైపుచేసి సమయానికి రచనలను అందజేయగలిగే ఉత్సాహము, దృఢనిశ్చయమూ ఉండాలి. పాఠకులు, సభ్యులు ఈ విషయంలో సహాయం అందజేయగలరనే ఆశిస్తున్నాము. ఎంత ఎక్కువమంది ఈ కార్యంలో పాల్గొనగలుగుతే మరింత మహోన్నతంగా, మహోజ్జ్వలంగా మన జ్యోతి ప్రజ్జ్వరించగలదు.

ఈ మధ్య వలసవస్తున్నవారికి ప్రస్తుత ఆర్థికపరిస్థితుల దృష్ట్యా క్రొత్త కుటుంబసమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సంచికలో శేషు అప్పారావుగారు వ్రాసిన 'సమాధి' కథలోని అంశం ఆలోచించతగ్గదే. శ్రీనివాస్‌గారు వ్రాసినట్లు భార్యాభర్తలు యిక్కడ సమానభాగస్వాములు. వారి తాహతులను, విద్యను, ఒక్కొక్కప్పుడు సమయసందర్భములనుబట్టి సంపాదనలోను, ఉద్యోగములోను, ఆర్జనలోనూ తారతమ్యాలు ఉంటాయి. మనదేశంలోలాగా మగవాడిదే ఎప్పుడూ పైచేయిగా ఉండలేకపోవచ్చు. అలాంటప్పుడు మెళకువగా యిద్దరూ కూలంకషంగా చర్చించుకొని ఒక పద్ధతిలో సంసారం నడపగలగాలి. అంతేగానీ మనస్సులోనే కుమిలిపోతూ, లేనిపోనివి సృష్టించుకొని, అన్వయించుకొని విషమపరిణామాలకు దారితీయకూడదు. అలాగే సంఘీయులుకూడా అయ్యో పాపం అతనికంటే ఆవిడే ఎక్కువసంపాదిస్తున్నదట అనే మొసలికన్నీళ్ళు కార్చడంవల్ల ముందే బాధపడుతున్నవారికి సహాయపడకపోగా అగ్నికి ఆజ్యం కలపోసినట్లువుతుంది. మనిషిని కలిసిన తక్షణం ఎటువంటి ఉద్యోగం, యిల్లులాంటి ప్రశ్నలువేయకుండా, వారంతట వారే చెప్పేంతవరకు ఊరుకుంటే ఎంతో ఉపకారం చేసినవారవుతారు. అలాగే పిల్లల చదువు, ఉద్యోగ, వివాహ విషయాలలో కూడా. మీ అమ్మాయి (అబ్బాయి) ఏంచదువుతున్నాడో అని వెంటనే మావాళ్ళు MITలోనో, Stanfordలోనో 6 year MD చేస్తున్నాడనే నిజం చెప్తున్నట్టే చెప్పి యితరులను పరోక్షంగా ఎద్దేవాచేయడం, మనస్సు నొప్పించేటట్టు మాట్లాడడం మానుకోవాలి. ఈ దేశంలో మనిషి ఉన్నతి తన నడవడిక, వ్యక్తిత్వం మీద ఆధారపడివుంటుంది. అంతేకాని, కలెక్టరుకొడుకనే గుర్తింపు ఉండదు. మీ అభిప్రాయాలు చెపుతారుగా.

తమ నేస్తం,

ఇట్లు,

కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. నేరం....ఏడిద ప్రసన్నలక్ష్మి ........................ 3
3. ఉత్తరాలు ........................................ 5
4. From the President ........................ 5
5. హైదరాబాదు లేఖ......ముదిగొండ శివప్రసాద్ ............ 9
6. ప్రాచీనకవితావైభవం...ముదిగొండ శివప్రసాద్ ............ 9
7. మానవతా.....గేయం...ధనికొండ వెంకటేశ్వరి ............ 9
8. నీడలు....స్కెచ్....పార్వతి పొన్నలూరి .................. 11
9. 20 Qns. of the Month....Prabha Maruvada ........ 13
10. కానుక...పాట....దూసి ధర్మారావు .................... 15
11. అవ్యాజమైత్రి...గేయం...రాజ్యలక్ష్మి రంగారావు ........... 15
12. మా ఆయనకో పెళ్ళాంకావాలి...నాటిక...లీలా రావ్ .... 17-23
13. Question of the Month.....K.V. Rao ............ 24
14. Answers to 20 Questions of the Month .......... 24
15. Seedless Grapes....V.Vemuri .................... 25
16. అమెరికాలో....వ్యాసం....శ్రీనివాస్ ................ 26,27
17. నిర్ణయం......కథ....పలాని సోమరాజు ................ 28,29
18. Matrimonials ..................................... 31
19. సమాధి.....కథ....శేషు అప్పారావు ................ 32,33
20. భూతదయాసదయా...పాట...మంత్రవాది శ్రీరామమూర్తి.... 33
21. తప్పులెన్నువారు..కథ..పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ........ 35,38
22. Application Form ................................ 36
23. ఎవరి విలువ వారిది...కథ...సురా శర్మ ............... 37,38



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.




మాధవ్‌లో—రసాలోచన!

గతరాత్రి... ఊర్వశీ హోటల్లో... తన ప్రేయసి మధురతో గడిపిన మధుర క్షణాల్ని గుర్తు చేసుకుంటూ... మంచంపై అటూ ఇటూ దొర్లుతున్నాడు—మాధవ్.

"నిజంగా... మధురతో ఆ అనుభవం మధురమే" — మెచ్చుకోలుగా తలుచుకొన్నాడు.

అలా రసాలోచనల్లో వుండగా... "ఒరే ఇంకా నిద్రరావటం లేదా? అంటూ కొడుకు మంచంపై కొచ్చి కూర్చుంది అతని తల్లి.

ఆ విషయం, ఈ విషయం మాట్లాడుతూ... "మన వనజ పెళ్లి చేసే వుద్దేశ్యం నీకింకా లేదా యేమిటని" నిలదీసేసరికి... మాధవ్‌లో అప్పటి వరకూ వున్న ఆనందం కాస్తా ఎగిరిపోయింది.

"రాఘవయ్య మావయ్య కాకినాడ సంబంధం తీసుకొచ్చారు. లక్ష రూపాయలు క్యాష్, రెండెకరాల భూమి ఇస్తామంటున్నారు. నువ్వు ఈ సంబంధాన్ని 'ఊ' అంటే... మన వనజని కూడా ఓ ఇంటి దాన్ని చేసెయ్యొచ్చు. బాగా ఆలోచించి — ఏ సంగతి తెల్లారేసరికి చెప్పు" అంటూ అక్కడనుంచి వెళ్లిపోయింది — అతని తల్లి.

మాధవ్‌లో సందిగ్ధత.

అటు ప్రేయసి మధుర — ఇటు చెల్లెలు వనజ దీనాతిదీనంగా కళ్ల ముందు కదలాడుతుంటే... చేసేదిలేక రక్త సంబంధమయిన చెల్లెలి సమస్యపైనే బలవంతంగా మనసును తిప్పగలిగాడు.

* * *

మాధవ్ కుమిలి పోతున్నాడు!

మనసులోనే మౌనంగా... మనోక్షోభను అనుభవిస్తూ ... కుళ్ళిపోతున్నాడు. మాలినితో తన పెళ్లయిన రోజే ... మధుర ఆత్మ హత్య చేసుకుందన్న పిడుగు లాంటి వార్త వినడంతో ...షాక్ తగిలి... తొలిరాత్రి నాడు భార్య మాలిని దగ్గరకు తీసుకోలేకపోయాడు.

ఆ రోజే కాదు — మరి అన్ని రాత్రులూ భార్యకు ఎడంగానే వున్నాడు.

భర్త ప్రవర్తన అర్థంకాక... ఆ విషయం గురించి పైకి ఎవరితోనూ చెప్పుకోలేక... మాలిని కూడా మనశ్శాంతికి దూరమయిందనే చెప్పాలి.

అప్పుడు —చెల్లెలు పసుపు తాడు కోసం ... ప్రేయసి మధురను చేతులారా దూరం చేసి చంపుకున్నాడు. ఇప్పుడు — భార్య మాలినిని కూడా మానసికంగా బాధిస్తూ నేరం చేస్తున్నాడు.

మాధవ్‌లో... ఇప్పుడు దీని గురించే మథన...

తనని తాను క్షోభ పెట్టుకొంటున్నాడు. అదే నేరం...

10. క్రొత్త కుక్కర్ వాడేముందు రెండుగ్లాసుల నీళ్ళకి ఓ నిమ్మకాయరసం పిండించి కుక్కర్లోపోసి మూతపెట్టి స్టౌమీద పెట్టండి. మూడునిముషాలు బరువు పెట్టాక దింపి అలాగే ఓ మూడుగంటలువుంచి ఆనీళ్ళు పారపోసి కుక్కర్ వంటకి వాడుకోవటం ప్రారంభించండి. ఎప్పుడూ లోపల క్రొత్తగా ఉంటుంది.

(ఇంకా పై నెలలో) మూలం: రామలక్ష్మమ్మ, 'వనిత' సౌజన్యంతో

సేకరణ: శ్రీమతి ఏ. శ్రీలక్ష్మమ్మ, Union, NJ


Jewels India Jewels Inc.
Kohinoor Diamonds AT SAM & RAJ



*The Trendsetters in diamond & gold jewellery*

NUMBER ONE IN GOLD BUSINESS

24 KT. BANGLES
CHAINS AND KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL~JADE PEARLS ETC

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
*We Trust And Respect Your Word. Why Go Somewhere Else?*
*Do Not Settle For Less—Buy The Best*

*37-08 74th Street, Jackson Heights, N.Y. 11372*






# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations


# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

**FROM THE PRESIDENT..... February 1, 1993**

**Dear Members/Guests:**

Let us welcome Mangala Gouri Manikonda as a trustee replacing Venkata N. Meka. Gouri was a TFAS trustee during 1986-87, and her previous experience would be an asset to us. Venkata Meka resigned as a trustee because his personal/ business schedules were affecting his ability to perform his trustee duties. He has served TFAS as a trustee since January 1990 while being a trustee of TLCA simultaneously. His wife Ananthalakshmi and children Rajana and Sujana also were helping us actively in our programs, a usual tradition in our cultural organizations.

We cancelled the February 7 get-together in New York because we could not arrange the full entertainment program we originally planned. Sorry if we caused any inconvenience to our members. We are proceeding with our plans to have Trimurthy Day on March 6 and Ugadi on March 27. You will be receiving separate flyers on these events. We hope to see the usual large participation at these events.

You may recall the Youth Corner during the dinner time at the Deepavali program on October 25, 1992 where our youth had a meeting to discuss issues of concern to them. They had two meetings since then where they have decided to start a section in Telugu Jyothi to discuss their concerns. They plan to start it in April. We don't know anymore details, so we just have to wait for the April issue to find out.

I want to remind all members again to please inform me of your change of address well in advance. Almost all changes of address we get are from the post office with a request to pay 35c postage due. When you inform your utilities, bank, Time or Newsweek your address change, please send a note to TFAS too. This way, you get your Telugu Jyothi without interruption and we save some money. I also want to remind the annual members to renew your membership promptly when you get the note from us. As volunteers with other personal and business responsibilities, it would be difficult for us to send multiple reminders or to make individual telephone calls. If, for any reason, you wish to discontinue your membership, a note informing your decision would be appreciated.

**Murty P. Bhavaraju**
**President-TFAS**

**News Flash!**
**We are happy to inform you that Ms. Lakshmi Karra has been selected as a New Trustee of TFAS. She is taking the place of Mr. Mahesh Ammanamanchi who has resigned as a Trustee.**

**-Murty Bhavaraju, President**

## ఉత్తరాలు

శ్రీ రఘునాథ్‌గారికి,

డా. ప్రభా ఆత్రేయగారి(జనవరి 1993) లేఖలోని ఒక అభిప్రాయం నా ఈ ప్రత్యుత్తరానికి నాందిపలికింది. సమితి అధ్యక్షులు డా. భావరాజుగారు ఇంగ్లీషులో వ్రాయడానికీ, డా. కిడాంబిగారు (ఎడిటరు) తెలుగులో వ్రాయడానికీ వారి వారి ధ్యేయాలలోతప్ప వేరేమీకాదని నా అభిప్రాయం. డా. భావరాజుగారి లేఖ సమితి అధ్యక్షునిగా సంఘకార్యకలాపాలను సంక్షిప్తంగా పొందుపరచి పాఠకులముందుంచడమే ఆ లేఖ ధ్యేయం. సమితిసభ్యులలో ఆంధ్రేతరులు కూడా ఉంటారని మనం గుర్తిస్తే ఈ విషయం అప్రస్తుతమే అవుతుంది. పైగా శ్రీ భావరాజుగారు ఇంగ్లీషులో వ్రాయడానికి 10 నిముషాలు పట్టవచ్చు. కానీ, వారి శ్రీమతి భారతీభావరాజుగారికి తెలుగులో టైపు చేయడానికి 100 నిముషాలో పడుతుంది! అన్నీ తెలుగులో చదవాలనుకునే మనబోటివారికి మొదటికే మోసం జరగవచ్చు. తెలుగు సాహిత్యాభిమానులకోసం శ్రీ రఘునాథ్‌గారు, వారి సహజమృదుమధురశైలిలో ఎలాగూ 'మామాట' వ్రాస్తున్నారుగదా.

"పురాణమిత్యేవన సాధుసర్వం" అంటారు శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు. సనాతన సంప్రదాయపు మంచిని, నవీనయుగంలో వచ్చే మార్పులను కలబోసి రెంటిసమన్వయంలో ముందుకు నడవటమే ప్రగతికి చిహ్నం. ఈ మధ్య మనదేశం వెళ్ళినప్పుడు కూరలమ్మేమనిషి నేర్పింది ఓ పాఠం. పదిరోజులక్రిందట రూపాయికి మూడు కట్టలిచ్చే తోటకూర ఆరోజు రెండే ఇస్తోంది. కారణమడిగితే రూపాయి విలువ పడిపోయిందటకదమ్మా. 30 రూపాయలట అమెరికా రూపాయి ఒక్కటీ అంది. అమెరికాలో 24 సంవత్సరాలుగా ఉంటూ(Economics) కాలేజీలో పాఠాలుచెప్పే నేను అవాక్కయాను. అంతర్జాతీయస్థాయికెదిగి వ్యాపారం చేస్తూన్న కూరలమనిషికూడా గురువే అయింది నాకు.

జీవితమంతా నేర్చుకోదగిన పాఠాలు. చిన్నప్పటి సంస్కృతమాష్టారి శ్లోకం గుర్తుకువచ్చింది.'....ఆచార్యాత్ పాదమాప్నోతి....పాదం కాలక్రమేణచ.' భాషేదయితేనేం, భావం ప్రధానంగాని.

— రాధికా శాస్త్రి, *Randolph, NJ*

(పైనుదహరించిన ఉత్తరంలో సదభిప్రాయానికి భావరాజుగారు తమ లేఖలో పోయిననెల సకారణసహితంగా సమాధానమిచ్చారు. మాతృభాష వాడకం మనతోనే సమసిపోకూడదనే కనిపిస్తోంది ఈ లేఖలలో, పలువురి పరోక్షాభిప్రాయాలలో...కి.ర....)

Dear Editor,

The following is in reply to Dr. U. Gopala Rao's humorous little poem on Page 7 of Telugu Jyothi Dec 1992 issue under the heading 'Forces'. I always enjoyed his writings as from a very learned person. I tried to reply in lighter vein, not that I know the answer nor that he does not know the answer really.

BECAUSE

That Law applies only to forces
And masses are not forces.

MAY BE

The Law that applies to masses
Is the same that applies to asses
"Never budge but by force"
And when acted upon by force
Masses are, whatever the weather,
Subject to 'Birds of the same feather'-

*- Mantravadi Srirama Moorthy*
*Edison, NJ*

# SKYLINE
## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE**
**ESPECIALLY T0 THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

## తెలుగు కళా సమితి రాబోవు కార్యక్రమములు:

మార్చి 6, 1993 సంగీత మూర్త్రిత్రయదినోత్సవం
న్యూజెర్సీలో వివరాలకు
ప్రభ (908) 463-0876, మూర్తి (201) 334-4586

మార్చి 27, 1993 శ్రీముఖ ఉగాది సంరంభం
న్యూజెర్సీలో వివరాలకు
సన్యాసిరాజు (908) 985-0577, నిర్మల (908) 805-0674

## TFAS Future Programs:

March 6, 1993 Trimurthy Day
In New Jersey For Info:
Prabha (908) 463-0876, Murthy (201) 334-4586

March 27, 1993 Srimukha Ugadi
in New Jersey For Info:
Sanyasiraju (908) 985-0577, Nirmala (908) 805-0674

హైదరాబాదులోని వెగేశ్న పద్మావతి వికలాంగుల పాఠశాల సహాయార్థం అక్కడి విద్యార్థులు లక్ష్మీప్రియ, సుబ్బారాయుడు, రంజిత్‌కుమార్, గొడవర్తి పద్మ (వీరందరూ వికలాంగులే కాక మంచి కళాకారులు కూడా), ఆ స్కూలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శిరోమణి వంశీ రామరాజు, ప్రసిద్ధ ఇంద్రజాలకుడు, కళాకారుడు, బి.వి. పట్టాభిరామ్, మన తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 10,1 993 నుండి 45 రోజులపాటు ఉత్తరఅమెరికా పర్యటించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. వీరందరూ కలిసి 2 గంటలసేపు నాటక,సంగీత,ఇంద్రజాలములతో ప్రదర్శనలీయగలరు. ప్రప్రథమంగా ఈ విధమైన పర్యటన ఏర్పాటుచేయబడుతున్నది. ఎన్నో వ్యయ 'ప్రయాసల' కు ఓర్చి, తమ పాఠశాలను అభివృద్ధి చెందజేయాలనే సదుద్దేశ్యంతో ఈ పర్యటన చేస్తున్నారు. వారిలో భౌతికశారీరకలోపాలున్నా మంచి కార్యక్రమాలనిచ్చి ప్రేక్షకులను రంజింపచేయటంలో సిద్ధహస్తులు. ఈ పర్యటన దిగ్విజయం అవడానికి మీ సహాయం ఎంతో అవసరం. మీ మీ ప్రదేశాలలో ప్రదర్శనలనేర్పాటు చేయడానికి మన సమితి కార్యదర్శి కే.వి.రావుగారిని (718) 886-4647 సంప్రదించండి. పెద్దపెద్ద ఆడిటోరియమ్‌లలో గాక ఇండ్లల్లో ప్రదర్శనలనేర్పాటు చేయవచ్చు. మీ నగరాలలోని Hospital Rehabilitation Centers లో కూడా వారు ప్రదర్శనలివ్వగలరు. ఇతోధికంగా సహాయం చేస్తారుకదూ.

## వార్తలు, విశేషాలు

మన సంఘసభ్యురాలు శ్రీమతి పొన్నలూరి పార్వతిగారు డెలవేర్‌లోయ తెలుగు సంఘంవారు నిర్వహించిన మూడు విభిన్నమైన అంశములతో కూడిన వ్యాసరచన పోటీలలో మూడు ప్రథమ బహుమతులను సాధించడం అద్భుతమైన విషయం. తె.క.స., తెలుగుజ్యోతి ఆమెకు అభినందనలను తెలుపుతున్నది. ఫిలడెల్ఫియా ప్రాంతంలో జరిపిన సంక్రాంతి కార్యక్రమములో బహుమతి ప్రధానం న్యూజెర్సీలోని వెస్ట్‌ఆరెంజ్‌లో తమ కూతురితో ఉంటున్న శ్రీమతి రతన్ ప్రసాద్ (హైదరాబాదు రేడియో 'చిన్నక్క' గా ఆవిడ అందరకూ పరిచితమే) చేశారు. రేడియో గ్రామస్థుల కార్యక్రమము, కార్మికుల కార్యక్రమములనులో 30 సంవత్సరములపాటు పాల్గొంటూ నిర్వహించారు. అంతేగాక, ప్రాంతీయవార్తలుకూడా చదివేవారు.

## ఆస్ట్రేలియా తెలుగు పలుకు
### జన్మదినోత్సవాలు

ఆస్ట్రేలియా ఖండంలో తెలుగుదనాన్ని పెంచాలని, విదేశాల్లోని తెలుగువారిలో తెలుగుభాష, సంస్కృతి పట్ల అభిమానాన్ని మరింత పెంపొందించాలనే ఆశయంతో 1988 లో 'తెలుగు పలుకు' పారవ్యపత్రిక రూపం దిద్దుకుంది. అప్పటినుంచీ తెలుగుదనాన్ని ప్రతిబింబించే క్రొత్త రచనల్నే ప్రచురించి ఆస్ట్రేలియాతో పాటు ఇతరదేశాల్లోని తెలుగువారికీ, ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు అభిమానులకీ కూడా అందిస్తోంది.

'తెలుగు పలుకు'కు 1993 దసరాలకి అయిదేళ్లు నిండనున్నాయి. ఆ సందర్భంలో తన ఆనందాన్ని తెలుగు భాషాభిమానులందరితో కలిసి పంచుకోవాలని ముచ్చటపడుతోంది. మంచి ఆలోచనలను, అన్ని రకాల రచనాసృష్టిని ప్రోత్సహించాలని సంకల్పించింది. పెద్దకథ, కథ, వ్యాసము, కవిత, కార్టూన్ ప్రక్రియల్లో పోటీలు నిర్వహించి, ఉత్తమమైన వాటిని పాఠకలోకానికి అందించాలనుకుంటోంది. ప్రచురణకు స్వీకరించిన రచనలను, కార్టూన్లను తన ఐదవ జన్మదిన ప్రత్యేకసంచిక (1993 నవంబరు) నుంచి ప్రారంభించి పాఠకులకు అందిస్తుంది.

ఈ పోటీల్లో పాల్గొని మీ మంచి ఆలోచనల్ని అందరికీ పంచే అవకాశం తనకు ఇయ్యవలసిందిగా కోరుతోంది 'తెలుగు పలుకు'.

### బహుమతులు (రూపాయలు)

| బహుమతులు | పెద్ద కథ | కథ | వ్యాసము | కవిత | కార్టూన్ |
|---|---|---|---|---|---|
| మొదటిబహుమతి | 1000 | 300 | 300 | 100 | 100 |
| రెండవబహుమతి | 750 | 200 | 200 | 80 | 80 |
| మూడవబహుమతి | 500 | 150 | 150 | 60 | 60 |
| ప్రత్యేకబహుమతులు | 350 | 100 | 100 | 40 | 40 |

### నిబంధనలు

1. రచనలన్నీ తమ స్వంతమై ఉండాలి. వేటికీ అనువాదాలు, అనుకరణలు కారాదు.
2. ఇతివృత్తం ముఖ్యంగా తెలుగువారికి సంబంధించినదై, తెలుగుదనాన్ని ప్రతిబింబించేదిగా ఉండాలి.
3. పెద్దకథలు 16000 పదాలు, కథలు, వ్యాసాలు 2000 పదాలు మించకుండా ఉండాలి. కవితలు 30 లైన్లు మించరాదు. కార్టూన్లు ఎ4 సైజులో సగానికి మించరాదు.
4. రచనలన్నీ స్పష్టమైన తెలుగులో వ్రాయబడాలి. కార్టూన్లు నల్లసిరాతో వేయాలి. రంగులు ఉపయోగించరాదు.
5. రచనలతో బాటు రచయి(త)త్రుల పూర్తి పేరు, చిరునామా, రచన తమ స్వంతమనీ, ఇదివరకెక్కడా ప్రచురణ కాలేదనీ ధృవీకరణపత్రం జతపరచి పంపాలి.
6. కవరుపై స్పష్టంగా 'ఆస్ట్రేలియా తెలుగు పలుకు పోటీకి' అని వ్రాయాలి.
7. పోటీల్లో ఉత్తమమైనవిగా ఎంపికచేసిన వాటిని ప్రచురించే హక్కు 'తెలుగు పలుకు'దే! ప్రచురణార్థం కాని రచనలను త్రిప్పి పంపడం సాధ్యం కాదు.
8. పోటీల్లో తుదినిర్ణయం 'తెలుగు పలుకు' సంపాదకవర్గానిదే! ఈవిషయంలో ఎట్టి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.
9. పోటీ ఫలితాలు నవంబరు 1993 "తెలుగు పలుకు" లో ప్రకటించబడతాయి.
10. రచనలు, కార్టూన్లు 'తెలుగు పలుకు' ఆస్ట్రేలియా కార్యాలయానికి చేరవలసిన ఆఖరుతేది 20 ఆగస్టు, 1993.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అభిమానుల సౌకర్యం కోసం 'తెలుగు పలుకు' ఆంధ్రలో చిరునామా ఇస్తున్నాము. మీ రచనలు ఈ చిరునామాకైతే 16 జులై, 1993 లోగా అందేటట్లుగా పంపాలి.

TELUGU PALUKU Permanant Address
TELUGU PALUKU
4, Karri Place, ALFORDS POINT
N.S.W.2234 AUSTRALIA

ప్రస్తుత పోటీలకై ఆంధ్రలో చిరునామా
H.No. 4-9-1, Agraharam
ELURU-534 001
West Godavari Dt. (A.P.)

సముద్రస్నానానికి, స్వామిదర్శనానికి వీలుగా, విశాఖతీరంలో భీమునిపట్నంమండల ఉప్పాడగ్రామంలో 108 స్తంభముల క్రింద శ్రీరామకోటి పుస్తకాలు నిక్షిప్తంచేసి అష్టోత్తర శతకోటి రామాలయం నిర్మిస్తున్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతి భక్తుడు పాలుపంచుకొని తాను తరించి ఇతరులని తరింపచేయాలని కోరుతూ విరాళాలను అష్టోత్తర శతకోటి శ్రీ రామనామాలయ ట్రస్టు కేరాఫ్ శ్రీ శిష్టా రామకృష్ణారావు, 26-160, బాలచెరువు రోడ్, కొత్త గాజువాక, విశాఖపట్నం 530 026, ఫోన్: 57077 కు పంపవలసిందిగా ట్రస్టువారు కోరుతున్నారు.

## వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంపతులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవేశానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | డా. 500 | డా. 50 |
| Semi-Private | డా. 750 | డా. 75 |
| Single Room | డా.1000 | డా.100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ – 520010, AP, India, Phone: 474150, 470100.

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# హైదరాబాదు లేఖ – ఫిబ్రవరి 1993

అయోధ్య పరిణామాలు భారతదేశంలోని రాజకీయ సాంస్కృతిక మత పరిస్థితుల పునాదులనే కదిలించివేస్తున్నాయి. మొన్నటిదాకా ప్రజలు అధికధరలు రిజర్వేషన్లు, బోఫోర్స్, సెక్యూరిటీ (బ్యాంక్) కుంభకోణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు – ఇలా ఏవేవో మాట్లాడుకుంటూవుండేవారు. ఇప్పుడు పార్లమెంటులోపలా, బయటా పత్రికలలో, ప్రచారసాధనాలలో ప్రజలలో ఎక్కడచూచినా ఒకటే మాట 'అయోధ్య'. ఎవరినోట విన్నా ఒకటే సమస్య 'అయోధ్య'. ఇలా జరగడానికిగల కారణాలు సంక్షిప్తంగా ఈ లేఖలో వివరిస్తాను.

సరయూనదీతీరంలోని అయోధ్య శ్రీరాముని జన్మస్థలంగా హిందువులు నమ్ముతున్నారు. అక్కడ ఒక రామాలయం సమ్రాట్ విక్రమాదిత్య నిర్మించాడని, దాన్ని బాబరు అనుయాయులు ధ్వంసంచేసి అక్కడ ఒక మసీదు నిర్మించారని, దాని స్థానే ఒక మొదటి రామాలయం నిర్మించాలని పలుసంవత్సరాలుగా పోరాటం సాగుతూనే ఉండగా, 1989లో విశ్వహిందూపరిషత్ మధురలో శ్రీకృష్ణజన్మస్థానంలోనూ, కాశీలో విశ్వనాథదేవాలయం వద్ద, అయోధ్యలో రామజన్మభూమిలోనూ ముస్లిములు నిర్మించిన మసీదులను తొలగించి హిందూదేవాలయాలను నిర్మించాలని ప్రారంభించిన ఉద్యమం మహోద్యమమై మొత్తం దేశంలో సెక్యూలరిజం అంటే మళ్లీ నిర్వచించవలసిన పరిస్థితి వచ్చింది. 1992 డిసెంబరు 6న రామభక్తులు అయోధ్యలోని బాబ్రీమసీదు అనే కట్టడాన్ని కూల్చివేయగా దేశం అంతా అల్లకల్లోలమై పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఎంతోమంది గాయపడ్డారు. ఈ సందర్భంలో "మనది సెక్యూలర్ దేశం. అన్ని మతాలవారు కలిసిమెలసి వుండాలి. మూడు ఎకరాల స్థలంకోసం కొట్లాడుకోవటం అవివేకం. అక్కడ మందిరమూ, మసీదు రెండు కట్టవచ్చుగా" అని ఒకరు, "మందిరమూ వద్దు, మసీదూ వద్దు అక్కడ ఒక అనాథశరణాలయం కట్టాలని" ఇంకొకరు, "రాముడు అనేవాడున్నాడా, ఉంటే అక్కడ పుట్టాడనడానికి ఆధారాలేమిటి? ఇవన్నీ మతతత్వవాదుల కట్టుకథలు, రాముడుగుడి కట్టే కార్మికుల కష్టాలుతీరి ప్రజలకు కూడుగుడ్డ దొరుకుతాయా? " అని మరొకరు, సెక్యులరిజం అనేపదం నేడు అర్థంలేనిది. దాన్ని అన్వయించి ఒకరి హక్కులను మరొకరికోసమని అణచివేస్తున్నారు. దేశంలో అన్ని మతాలవారికీ సరిసమానంగా హక్కులు, సూత్రాలు, ధర్మాలూ ఉండాలి" అని మరొకరు – ఇలా వాగ్వివాదాలు కొనసాగుతున్నాయి. అన్ని వర్గాలవారు తమతమవాదాల జయంకోసం ప్రయత్నిస్తున్నారు. కొందరు ఇదే అదనుగా తమ స్వలాభంకోసం కల్లోలాలను సృష్టిస్తునారు. ఈ అల్లర్లు హెచ్చుమీరి, దేవాలయసమస్యగా కాక హిందూ ముస్లిమ్ సమస్యగా మారింది. 1947 లోని దేశవిభజననాటి పరిస్థితులు 1992 తిరిగి కనపడుతున్నాయి. ఏ క్షణాన ఏంజరిగినా ఆశ్చర్యపడక్కరలేదు. మహాభారతయుద్ధంనాడు, మొదటిప్రపంచయుద్ధంనాడు ఉన్న గ్రహస్థితులు సరిగ్గా 1993లో ఉన్నాయని జ్యోతిష్కులు రాశిఫలాలు చూసి స్పష్టంగా చెపుతున్నారు. ఏమైనా ప్రస్తుతసంవత్సరం ప్రధానికి గడ్డు సంవత్సరమే. ఏంజరుగుతుందో చూద్దాం!! అన్నట్టు భారతదేశం వార్తలు స్థానికరేడియో, టీవీలలో నమ్మకంగా రావడంలేదని, బిబిసి వార్తలను ఎక్కువమంది వింటున్నారు. మళ్ళీ వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,– చారిత్రక నవలాచక్రవర్తి, –జనవరి 14, 1993.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA.

( ఈ లేఖ సంక్షిప్తీకరింపబడింది.......సం| )

ప్రాచీనకవితా వైభవం — గాథాసప్తశతి

## చెడుమార్గం

"వేపపండ్లు
కాకులపాలైనట్లే
చెడుసంపాదన చివరకు
చెడ్డవారి పాలే"

గాథాసప్తశతి: 3–48 ప్రాకృతకవి: పాలితుడు

తెలుగు అనువాదం: ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

జామపండ్లను చిలుకలు తింటాయి. మామిడిచెట్లను కోయిలలు ఆశ్రయిస్తాయి. వేపపండ్లు మాత్రం కాకులపాలౌతాయి. అలాగే చెడుమార్గంలో వచ్చిన డబ్బు చివరకు చెడ్డవారిపాలే అవుతుందని ప్రాకృతకవి నీతిబోధ చేస్తున్నాడు.

భావవీచిక *11*

## మానవతా, నీ పుట్టుక ఎక్కడ.....?

మనసు చంపుకున్న మనిషి రాయిగా మారి
మృగత్వం కవచంగా మార్చి
గూండాయిజపు కత్తులు నూరి
కుత్తుకలు కోసి చిందించిన
ఎర్రటి నెత్తుటిలో
నీ విప్లవకలం ముంచిముంచి
చరిత్రపుటలలో మాయని
  ముచ్చట్లు వ్రాసే ఓ మిత్రమా,
కొండాకోనలు ప్రతిధ్వనించేట్టు
చెవుల చెదలు పోయేటట్టు
చెప్పగలవా...? చెప్పగలవా...?
"మానవతకు పుట్టుక ఎక్కడో.....?"

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.



India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.





**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# నీడలు

పార్వతి పొన్నలూరి, Passaic, NJ

'ప్రకాశం! కాఫీ తీసుకో! ఢిల్లీయాత్ర బాగా జరిగిందా? ఆగ్రా కూడా వెళ్లానన్నావు. అన్నీ తిరిగ్గా చూశావా? చిన్నప్పుడు నావళ్ళో పడుకొని తాజ్ మహల్, కుతుబ్ మీనార్ అంటూ కథలు చెప్పించుకొనేవాడివి. ఆ వెన్నెల...తెల్ల గులాబీలా మెరిసే తాజ్ మహల్...' అంటున్న బామ్మను మధ్యలోనే ఆపి 'వెన్నెలా...గిన్నెలా... ఓ తాజ్! తెల్లని రాజహంస...అంటూ కవిత్వం చెప్తే పోలీసులు డిష్యుం..డిష్యుం అంటారే బామ్మా!' అంటూ గన్ చూపించినట్లు యాక్షన్ చేశాను. ' ఇదేం విడ్డూరంరా! వెన్నెట్లో తాజ్ మహల్ ని చూడాలి అని నువ్వేగా అన్నావు. మధ్యలో ఈ డిష్యుం, డిష్యుంలు ఏమిటి?'

'బామ్మా! ఆ రోజులు పోయాయి. మీతరం వాళ్ళకే ఆ అందాలు, ఆనందాలు. టెర్రరిస్టులు పెరిగిపోయారు. సెక్యూరిటీ కోసం తాజ్ మహల్ ని సాయంత్రం 7గంటలు కాకముందే మూసేస్తున్నారు' అన్నాను.

'ఊ! బాగానే వుంది. ఏం చేస్తాం. రోజులు మారడం లేదూ!' అంటూ దీర్ఘంతీసింది బామ్మ. వరండాలో ఈజీఛైర్ లో కూర్చుని పశ్చిమాన సూర్యుడ్ని చూస్తున్నాను. నా చిన్నప్పుడు చరిత్ర పాఠం చెప్పే మాష్టారు ఇలా అంటుండేవారు. చాలాకాలం క్రిందట ఇళ్ళకు అసలు తాళాలు వేసేవారుకారట. రాత్రి ఆరుబయట, ఆకాశం క్రింద, చల్లగాలిలో నక్షత్రాల అందం చూస్తూ హాయిగా నిద్రపోయేవారట. ఇప్పుడలా పడుకుంటే తెల్లవారేసరికి కటకటాలు లెక్కపెడుతూ కూర్చోవాల్సిందే. అందమైన వెన్నెల, స్వచ్ఛమైన గాలి అనుభవించడం ఈ రోజుల్లో చాలా ఖరీదైన విషయాలు.

చిన్నప్పుడు నాన్నగారు అప్పుడప్పుడు విమానాశ్రయానికి తీసుకెళ్ళేవారు. విమానాలు భూమిమీద దిగడం, ఆకాశంలోకి ఎగరడంచూస్తే ఎంత ఉల్లాసంగా వుండేదో! మరీమరీ ప్రశ్నలు అడిగి నాన్నగార్ని విసిగించేవాడ్ని. ఇప్పుడా వినోదం, విజ్ఞానం నా పిల్లలకు తాను అందించగలడా? ఎప్పుడు, ఎక్కడ బాంబులు పేలుతాయో ఆ భగవంతుడికే తెలియదు. ఎప్పుడయినా పని ఉంటే ఆదివారాలుకూడా ఆఫీసుకు వెళ్తాను. సెక్యూరిటీ గార్డుకు నేను తెలుసు. అతను నాకు తెలుసు. అయినా నాజేబులో తాళంచెవులు లేకపోతే ఇద్దరం ఒకరికొకరం అపరిచితులం. ఉదయం ఆఫీసుకని ఇంట్లో బయలుదేరితే సిటీ బస్సుల్లో, బజార్లలో జేబులోని మనీపర్స్ పైననే ధ్యాసంతా ఉంచుకోవాలి. అలా కాకపోతే అంత పరధ్యానమయితే ఎలా?అంటూ మనపర్సు కొట్టేసినవాడే మనల్ని సముదాయిస్తాడు. పోనీ ప్రశాంతతకోసం గుడికి వెళ్తామా! చిత్తం చెప్పులమీద, చేతుల్లో నమస్కారం పోజు. ఇంకెక్కడి ప్రశాంతత, భక్తి?

ఎందుకీ ఇన్ సెక్యూరిటీ ఫీలింగ్! మనల్ని చూసి మనమే భయపడుతూ రోజుల్ని ఎలా సాఫీగా గడప గలుగుతున్నామో అర్థం కాదు.

భూమిపై ప్రతి అణువునీ స్వాధీనంచేసుకొన్న మనిషి చంద్రమండలాన్ని కూడా కొద్దికొద్దిగా సొంతం చేసుకొంటున్నాడు. అంతేకాక ఇతరగ్రహాలమీద దాడిచేయడానికి అనుక్షణం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కాని జన్మభూమిపై గజం మేర స్థలాన్నికూడ ప్రశాంతంగా ఉంచుకోలేకపోతున్నాడు. హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవిశ్వాస తీర్మానాలు — గాలిపీల్చుకోడం, నీరుత్రాగడం వంటివి సహజకృత్యాలైనాయి.

నా చిన్నప్పుడు మా బామ్మ ఒక కథ చెప్తుండేది. కలియుగం ప్రారంభమవుతుండనగా ఒక రాజుగారు ఒక తగాదాను పరిష్కరించవలసి వచ్చిందట. తగాదా ఏమిటంటే ఒక కాపు తన పొలాన్ని భూస్వామికి అమ్మాడు. భూస్వామి ఆ పొలాన్ని దున్నిస్తుండగా లంకెబిందెలు బైటపడ్డాయి. ఆ లంకెబిందెల్ని భూస్వామి కాపును తీసుకోమన్నాడు. పొలం మీకు అమ్మేశాను కాబట్టి ఆ లంకెబిందెలోని ధనంకూడా మీదే! అని మీకు సంబంధించినవేకాని నావికావు అన్నాడు. నువ్వు పొలం అమ్మావు కాని లంకె బిందెల్ని అమ్మలేదు. కాబట్టి ఆ ధనం నీదే! అని భూస్వామి వాదించాడు. ఇద్దరూ తగాదాను పరిష్కరించుకోలేక రాజుగారి దగ్గరికి వెళ్ళారు. రాజుగారు విషయం అంతావిని తగాదాను అప్పటికి వాయిదావేశారు. ఈసారి వాయిదా రోజు కాపు, భూస్వామి పూర్వం తమ వాదాలకు భిన్నంగా వాదించసాగారు. లంకె బిందెలోని ధనం నాదంటేనాదని పోట్లాడుకో సాగారు. రాజుగారికి విషయం అర్థమయింది. కలియుగం ప్రారంభం అయిందని తెలుసుకొన్నాడు. నేను అడవుల్లో తపస్సుచేసుకోవడానికి వెళ్తున్నాను. నా తర్వాత ఈ సింహాసనం అధిష్టించే రాజుగారు మీతగాదాను పరిష్కరిస్తారు. అని ఆ రాజుగారు అడవులకు వెళ్ళిపోయాడు (అట).

ఈ కథలో లంకె బిందెలలోని ధనం చివరకు ఎవరుతీసుకున్నారనే విషయం అలా ఉంచితే, మొదటిసారిగ కాపు, భూస్వామి వాదించుకొన్న వాదనలో చిత్తశుద్ధి తలచుకొంటే, ఇప్పటికి నాకు ఆశ్చర్యం కలుగుతుంటుంది.

తాగే నోరు, పీల్చేగాలి కలుషితంకావచ్చు. అభిమానాలు, ప్రేమలు, ఒకరిపై ఒకరికి ఉండవలసిన నమ్మకం కలుషితం కానక్కర్లేదే! నవ్వులో మల్లెలురాలితే అందం. నమ్మకం జారనక్కర్లేదే!

ఈ రోజుల్లో జంతువులకు, రాక్షసులకు, భూతప్రేత పిశాచాలకు భయపడని నేను, నాలాంటి వాడిని చూసి భయపడుతుంటాను.

ఏదైనా వస్తువు ఎక్కడైనా మర్చిపోతే, లేదా పోగొట్టుకొంటే ఆ వస్తువును యజమానికి తిరిగి అందజేయబడే రోజులువస్తే ఎంతబాగుంటుంది?

ఏ పరిస్థితుల్లోను, నాలాంటిమనిషి నాకు ఏవిధంగాను హానిచేయడు. అనే గ్యారంటీతో మనుషులుపుడితే ఎంత ఆనందం!

ఇంటికి ఎవరైనావస్తే ఎవరది! అని వెలుపలి వాళ్ళను (అడిగి) అదేవిధంగా వెనక్కు పంపకుండా తలుపు తెరచి లోపలికి ఆహ్వానించగలిగే ధైర్యం అందరికీ రావాలంటే ఈ పరిస్థితులు ఎంతగా మారాల్సిన అవసరం ఉందోకదా!

మనకు చీకటి అంటే భయం. ఒంటరితనం అంటే భయం. అపరిచితులు అంటే అంతకంటే భయం.

భయం, కోపం, స్వార్థం, అవకాశవాదం, అనుమానం ఈ లక్షణాలన్నీ జంతుప్రవృత్తులు. మన రూపంమారినా ఈ లక్షణాలు మారడానికి యింకా ఎన్నియుగాలు పడుతుందో! కాని ఈ భయం అనే సహజాతాన్ని (instinct) జంతువులు అనుభవించని విపరీతస్థితిలో మనం అనుభవిస్తున్నాం. ఎందుకంటే ఏ జంతువు తనలాంటి జంతువును చూసిభయపడదు. కాని, నాలాంటి వాడిని చూచి భయపడతాను.

ప్రకృతి సృష్టించని యిరుకుగోడలు, ఇనుపకంచెలు, మన చుట్టు మనం కట్టుకుంటున్నాం. కొన్నిసమయాల్లో మనల్ని మనమే నమ్మము. మననీడ చూసి మనమే భయపడుతుంటాం.

ధైర్యస్థుడు అంటే భయంలేనివాడు అనే డిక్షనరీ అర్థానికి జాగ్రత్త తెలియని అసమర్థుడు అని లౌకికనిర్వచనం వాడుతుంటాం.

నమ్మకాన్ని నిలువునా హత్యచేసి భయం పరిపాలించేరాజ్యంలో మనందరం పౌరులం. (నా ఆలోచనలకు తెర పడింది).

'ప్రకాశం! అలా కూర్చున్నావేం? చీకటి పడింది. వీధితలుపులు తీసేవున్నాయి. ఎవరైనా జొరపడగలరు. అంత పరధ్యానమయితే ఎలా!' అంటున్న బామ్మముఖాన్ని ఆ మసకచీకట్లో చూడలేక తలదించుకొన్నాను.

....ఈ ధోరణికంతం మనకనంతమా? లేక కలియుగాంతమేనా??...కి.ర.

**PREMIUM AUTO INC.**

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**M. Anjaneyulu (Mel)**
**Proprietor**



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



**IBMకంప్యూటర్లో అందమైన తెలుగులిపి సాఫ్ట్‌వేర్**

ఆరు సంవత్సరములు నిర్విరామంగా పరిశోధన సలిపి తెలుగులో, సర్వాంగసుందరంగా, మనోజ్ఞంగా, మనోహరంగా హైదరాబాదులోని విజన్ లాబ్స్ వారు ఈ సాఫ్ట్‌వేర్‌ను సృష్టించారు. అమెరికాతెలుగువారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా దీన్ని రూపొందించారు. *English and Telugu scripts could be simultaneously composed. Other languages like Tamil, Malayalam, Bengali, Hindi, Marathi, Kannada, Gujarathi are also available. This gives a tremendous opportunity to teach Telugu to your offspring.*

*Two versions :*

**Vision Personal: $149**
**Vision Professional: $499**

శ్రీ కిడాంబి రఘునాథ్, *1* ఉడ్‌లేక్ డ్రైవ్, పిస్కాటవే, న్యూ జెర్సీ, *08854* లేక
Phone: (908) 463-0876, Fax: (908) 463-1221

విజన్ లాబ్స్, *2* ఫ్లోర్, *4* మోతీలాల్ నెహ్రూ నగర్, బేగంపేట్ మైన్ రోడ్, హైదరాబాదు – *500 016*
Phone: (842) 848084, Fax: (842) 845228
Attn: Vision Labs.

**TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH**

Youth Forum

Prabha Maruvada

In this issue, Telugu Jyothi selected an interesting subject of **ABRASIVE.** They are sharp, hard materials, indispensable to the manufacture of nearly every product. Its history goes back to earliest man's rubbing of one hard stone against another to shape a weapon. The Bible mentions a stone called 'SHAMIR',that was very probably EMERY, a natural abrasive being used still in use today. Ancient Egyptian drawing show abrasive used to polish jewelry and vases. Others are Statue of a Scythian slave, 13th-Century Chinese documents, prove the existence of abrasive. Then there are natural and manufactured abrasive. Below are few listed:

1. India was the main source of this particular abrasive until the 1860's Some of them are also called **BORT**, used for the Industry.
2. This abrasive varies from location to location,utilized as polishing and glass grinding. It is mainly found in South Africa,some also found in Canada, India and Southern America.
3. A natural form of Aluminum Oxide, it consists of smaller crystals embedded in an iron oxide matrix. Principal sources are Turkey and Greece. Its a round grain shape makes suitable for polishing than grinding.
4. Another valuable for coated abrasive products in the woodworking, leather and shoe industries. The best abrasive comes from Adirondack mountains, NY.
5. It is most commonly used in the manufacture of coated abrasive paper(sandpaper). It is found all over the world. This abrasive lacks durability and hardness.
6. This abrasive is the main ingredient of sandstone which was hewn for years from natural deposits and formed into grinding wheels. Until recently these were used in the glass, cutlery and woodworking. The best abrasive comes from Ohio, West Virginia and Belgium. It is used in sandblasting building, buffing and polishing wheels.
7. This abrasive is volcanic in origin. Its the frothy part of lava. The best quality in lump form, is mined in Italy. Its mild action used in metal polishing, glass cutting, furniture finishing, scouring powders and soaps.
8. Another abrasive, also called Diatomite, used in scouring powders, soaps and buffing. The principal sources are Missouri and Oklahoma. Other sources are Iceland and Kenya.
9. Another real soft and mild abrasive, used for polishing grains of rice in the past.
10. This abrasive was first produced by Edward G. Acheson, an Electrical Engineer of Monongahela city, PA. In 1891, he combined a mixture of clay and powdered coke in a small furnace, resulting in hard shine crystal and were able to scratch glass and polishing precious stones.
11. This manufactured abrasive, the World's first successful attempts were made in the Laboratories of Ampere-Electro-Chemical Company at Ampere, New Jersey in 1897. It is a claylike substance found near the surface and produced by a number of companies under variety of trade names.
12. This kind of abrasive, initially more expensive than the natural diamonds They are manufactured in different shapes and sizes, used for grinding operations. Metallic coatings on this type of manufactured abrasive are nickel and copper, since they are great conductors.
13. This abrasive is harder than silicon carbide, but is not suitable for use in grinding wheels. It is made of coke and boric acid at a very high temperature.
14. This was first synthesized by the General Electric Company. Its hardness is reported twice that of silicon carbide and two and half times of Aluminum oxide.
15. This abrasive specially used for blasting machines, utilizing air pressure, remove dust and scales.
16. This type of abrasive made of bronze, iron, steel alloy, used for shot blasting and cleaning in foundries. They are used for relieving internal stresses.

Answers are on page #24

## IBM Compatible Computers

For Home, School or Business



### Prices for typical configurations

| | 386SX/25MHz | 386/33MHz (64k cache) | 486/33MHz (64k cache) |
|---|---|---|---|
| RAM | 2MB | 4MB | 4MB |
| Floppy Drive | 1.2 or 1.44MB | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB |
| Hard Drive | 40MB | 120MB | 120MB |
| Color VGA Mon. | 640X480 | 1024X768 | 1024X768 |
| VGA Card | 16 bit | 16bit/1MB | 16bit/1MB |
| Keyboard | 101 Key | 101 Key | 101 Key |
| I/O Ports | 2SP, 1PP | 2SP, 1PP | 2SP, 1PP |
| PRICE | $995 | $1550 | $1899 |

DOS 5.0, Windows 3.0, And Mouse - Add $100

Call for other configurations; other brand names - AST, Compaq, Toshiba: Desktops and Laptops

VLM Computer Electronics
10 Park Place, Morristown, NJ 07960
(201) 267-3268, (800) 338-3268
FAX (201) 539-8032



# *Free Portfolio Analysis*

- Review of Your Investment Objectives
- Analysis of Your Current Portfolio
- Calculation of Investment Performance

For a no-obligation consultation, please call:

**1-800-637-9955**

**Ram Kolluri, CFP**
Individual Asset Planning Corp.
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

*Successfully Serving the Indian Community Since 1980*

SOMETHING NEW IS COMING TO TELUGU JYOTI.

IT WILL CHALLENGE YOUR THINKING.
IT WILL ENLIGHTEN YOUR MIND.
IT WILL SHOW YOU THINGS FROM A DIFFERENT PERSPECTIVE.

STAY TUNED FOR THE DIFFERENCE.
BY APRIL, IT WILL ALL BE KNOWN.



## కానుక

పాడుకో తీయగా హాయిగా
పాడుకునే మనసు నీకు భగవానుని కానుక

ఏ దేవుని అనుమతితో అల్లినదో గీతం
ఏ దీవెన తుషారమై జల్లినదో రాగం.
అనురాగం గతిలో ఆనందం శృతిలో
అల్లుకున్న స్వరకల్పన వెల్లువైన సంగతిలో
॥పాడుకో॥

మంచి పెంచు పూలమనసు పల్లవి
సమత పంచు వెన్నెల అనుపల్లవి
మానవత మమత కలిసిన సంగీతం
నీ గీతం పరమేశుని చిరునవ్వుల సంకేతం
॥పాడుకో॥

బసచేసే బాటసారికీ లోకం ఒక సత్రం
ఒకేరాత్రి జీవితం చిత్రం విచిత్రం
ఎందుకో భేదాలు అర్థరహితవాదాలు
అందుకే బృందగీతి అందరితో గొంతుకలిసి
॥పాడుకో॥

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

## అవ్యాజమైత్రి

అత్తగారి కేకలు అరుపులు
ఆడబడచు వేళనలు నవ్వులు
ఆయన కోపాలు,తాపాలు
అయినాయా! ఈరోజు పనులన్నీ
బంధువుల రాకపోకలు
బిడ్డల భోజనాలు చదువులు
ఇల్లు సర్దటాలు, పక్కలు పరవటాలు
ఇంతీ! ఇంకా ఏమన్నా ఉన్నాయా?
అని అడిగే తారను చూచి,
మురిపాల ముద్దులవెలుగులు చిమ్మి
మినుకు మినుకుమని మెరిసే! ఓ నక్షత్రమా!
నీ దయాపూరిత వెలుగుకిరణాలతో
మదియంతా మెరిసి మురిసిపోతుంది.
నీ స్నేహపూరిత ప్రేమవాక్కుతో
నీరసించిన నా దేహం మనస్సు
నవ్వులమోమై తేజోబలాలతో
నవనవలాడే రోజాపుష్పమైంది మిత్రమా!

— పి.రాజ్యలక్ష్మి ౖ రంగారావు
*Madras, TN, India*

Independent Travel Services

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

BURGdORff
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

**Rajeshwer Rao Kokkirala D.D.S.,**

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

రచనకు మీ చందా
పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
3950 N. Padua Ave.
Claremont, CA 91711
(909) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం॥ చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
* Group plans also available

For professional and dependable services
call today

Chetan Wattamwar
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

# మా ఆయనకో పెళ్ళాం కావాలి

రచన: లీలా ఎమ్. రావ్, Bombay, India

ఇందులోని పాత్రలు:

| | |
|---|---|
| నారాయణ: | మధ్యతరగతి ఉద్యోగస్తుడు |
| సీత: | నారాయణ భార్య |
| నవీన్: | సీత తమ్ముడు |
| డా. రోహిణి: | ప్రక్కింటి డాక్టరు |
| సరళ: | సీత స్నేహితురాలు |

( తెర లేచేసరికి పేపరు చదువుతూవుంటాడు నారాయణ. వాచీ చూసుకుంటూ.. .)

**నారా:** సీతా ఇంకా ఏమిటాలస్యం? ఆఫీసు టైమౌతూంది..... శ్రీమతి పూజలో వున్నదీ అంటే ఈ రోజు టిఫిన్ సున్నాయే! అవునూ, ఇంతకీ ఈరోజు ఏ దేవుడివంతయివుంటుంది? శనివారం కదూ, ఏడుకొండలవాడన్నమాట! సుప్రభాతం మొదలుపెట్టి మంగళహారత– యేదాకా రాదు కాబోలు. సీతా! ఓ సీతా!

**సీత:** అబ్బబ్బ – ఏమిటండీ మీ కంగారూ? ఒక్క క్షణం ప్రశాంతంగా పూజ చేసుకోనివ్వరు కదా?

**నారా:** ప్రత్యక్ష దేవుణ్ణి నన్నొదిలేసి ఎందుకూ ఆ కనిపించని దేవుడికోసం time waste చేస్తావ్?

**సీత:** ఏమిటండీ మీమాటలు, అసలే ప్రమోషనొచ్చేరోజులు. దేవుడికి కోపం తెప్పించకండి. బుద్ధిగా లెంపలేసుకుని భక్తితో కళ్ళకద్దుకుని తినండి ప్రసాదం.

**నారా:** ఓహో – పూజలోకూడా ప్రమోషన్ సంగతి ఆలోచిస్తున్నావూ అంటే రెకమెండేషను లంచమూ బాగానే వెళ్ళాయన్నమాట.

**సీత:** చాల్లెండి మీసరసం. అవునూ – ఏమిటి రోజూ తొమ్మిదికెళ్ళేవారు ఈ వేళ ఎనిమిదిగంటలకే కంగారు పడ్తున్నారు?

**నారా:** అదా! ఆఫీసుకెళ్తూ త్రోవలో ఆరంగనాథాన్ని చూసివెళ్దామని.

**సీత:** రంగనాథమంటే మొన్న భార్యపోయిందన్నారు ఆయనేనా?

**నారా:** మరే పాపం! జీవితంలో ఏ బాధ అయినా భరించవచ్చు కానీ భార్య లేని బాధ భరించలేనిది.

**సీత:** అయ్యో పాపం! అలాంటికష్టాలు ఎవ్వరికీరాకూడదు. ఏమండీ 24గంటలూ సీతా–సీతా అని పిలుస్తుంటారు, ఒకవేళ నాకేదైనా అయితే మీరువంటరిగా ఎలాబ్రతుకుతారండీ?

**నారా:** సీతా హాస్యానికి కూడా అలా మాటలనవద్దు. నీవు లేకుండా నేబ్ర– తగ్గలనా?

**సీత:** సరేలెండి వూరికేఅన్నా – కాఫీ తెస్తానుండండి (లేవబోతూ తూలుతుంది) అమ్మో ఏమిటి కళ్ళుతిరుగుతున్నట్టున్నాయి.

**నారా:** (పడకుండా పట్టుకుని) అస్తమానం వుపవాసాలు నువ్వూను, కళ్ళు తిరక్క ఏమవుతుంది? ఆపూజలూ పునస్కారాలూమాని కాస్త మోడరన్‌గావుండటం నేర్చుకోవోయ్! నువ్వు Post graduate అంటే ఎవరన్నా నమ్ముతారా?

**సీత:** అంటే ఏంచేయమంటారు?

**నారా:** బావుంది నన్నడుగుతావేమిటి? చుట్టుప్రక్కలవాళ్ళని చూసినేర్చుకో!

**సీత:** ఎవర్ని? ఆ లూసీనా?

**నారా:** ఛీ – ఛీ దాని పేరెత్తకు. అంగుళం గౌనూ, అరంగుళం మందానికి ఎఱ్ఱ లిప్‌స్టిక్, ఆరంగుళాల ఎత్తు జోళ్ళూ.

**సీత:** కాకపోతే ఆ కార్నరింటి కమలమ్మనా?

**నారా:** అమ్మో వద్దు, పగటివేషకత్తెలా వుంటుంది.

**సీత:** మరయితే మధ్యింటి మందాకినినా?

**నారా:** అబ్బబ్బ కాదు. మందుకొట్టిన మనిషిలా మీద మీద పడిపోతూ, ఆ జోక్సు ఆవిడా – most irritating.

**సీత:** ఆ చివరింటి చిరంజీవినినాతేనో?

**నారా:** చింపిరి జుట్టూ చికాకు ముఖం వద్దులే.

**సీత:** అయితే ఏం చేయనూ?

**నారా:** బుద్ధి తక్కువై అన్నాను. నీలాగే నీవుండు.

**సీత:** అబ్బ ఈ మగాళ్ళు!

**నారా:** అబ్బ ఈ ఆడవాళ్ళు!

(నవీన్ సీత తమ్ముడు ప్రవేశం)

**నవీన్:** అక్కా నీకోసంగతి తెలుసా? మన చెంబూరులో నూటికి పది– మంది cancer patients, 25% మలేరియా 5% T.B. ఇంకో 20% isonophilia మిగతావాళ్ళలో సగంమంది either alcoholics or drug addicts.

**సీత:** చాల్లే వూర్కో. ఎవ్వరైనా వింటే సిగ్గుచేటు.

**నవీన్:** నిజమక్కా – అందుకే చెంబూరుని gas chamber of Bombay అన్నారు. మనం తక్షణం ఇక్కడనుండి వెళ్ళిపోవాలి.

**నారా:** నవీన్ నువ్వు చెంబూరులోవున్న అందర్నీ sick చేసేశావు. ఇంక మనం hospitalలో admit అవడమే తరువాయి.

**నవీన్:** బావా – ఇది చాలా సీరియస్ ప్రోబ్లెమ్. నో జోక్సు. మనం దేన్నీ పట్టించుకో పోవడంచేతే మన దేశమిలావుంది.

**నారా:** ఇంతకీ ఏం చేద్దామంటావు?

**నవీన్:** మనం తక్షణం ఏ వార్డెన్ రోడ్డులోనో, నేపియన్‌సీ రోడ్డులోనో యిల్లు చూసుకుని వెళ్ళిపోదాం.

**సీత:** నిజమేనండీ, యిల్లు దొరికేవరకూ చక్కా తాజ్‌లోనో షరటన్‌లోనో వుందాం ఏమంటారండీ?

**నారా:** ఏమంటానా? పుట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెనవేస్తానందిట. మనకు ఎక్కడకుకావాలంటే అక్కడికి మారే తాహతులేదు.

**నవీన్:** పోన్లే అక్కా, ఫరవాలేదు. అవేవో face masksలు మార్కెట్ చేయ– బోతున్నారుట, అవి వేసుకుంటే పొల్యూషన్ బాధ వుండదు. అవి అందరం తలోటి కొనుక్కుందాం.

**సీత:** (దగ్గుతుంది)

**నవీన్:** ఏమిటక్కా దగ్గుతున్నావు?

**నారా:** ఛ పో – కాస్త పొరబోయి దగ్గినట్లుంది.

**సీత:** కాదండీ– నాల్గు రోజులబట్టీ అడపా తడపా దగ్గు వస్తూనే వుంది.

**నారా:** వేడిచేసి వుంటుంది – దానంతట అదేపోతుందిలే.

**సీత:** ఏమో నాకు భయంగా వుంది.

**నవీన్:** అక్కా బెంగ పడకు. దేశకాలపరిస్థితులనుబట్టి నేను మెడిసన్ చదవద– ల్చుకున్నా. Navin the great M.D. doctor అంటే ఎలా వుంటుంది? అప్పుడు నీకు పూర్తిగా free consultations and free medicines.

**నారా:** నవీనూ – ముందా M.B.B.S.ని expand చేసి చెప్పు చూద్దాం.

**నవీన్:** అక్కా – చూడు – బావ చాలా damaging గా మాట్లాడు– తున్నాడు. K.E.M. grant, Nair, Sion Hospital వాళ్ళంతా బాబూ మా దగ్గఱ చదవండీ మా దగ్గర చదవండీ అని వంతులు పడు– తూవుంటే–––

నారా: (సగంలో కట్ చేసి) నువ్వేమో ఎందుకులే అని B.Sc. చదివి దేశ సేవ కోసం I T Officeలో క్లర్కు పని చేస్తున్నావు – పుట్టింటి గొప్పలు మేనమామ దగ్గఱ చెప్పకూడదు.

నవీన్: అక్కా నువ్వు చెప్పు – నేను entrance పరీక్షల్లో ఎంత బాగా వ్రాశానో, ఆ – అదేమిటి? అలా ఎడంచేయి ఎందుకు పట్టుకున్నావ్? కొంపతీసి చేతిలో పోటుకానీ లేదుకదా?

సీత: నవీన్ నువ్వసలు born doctorవిరా! ఆయనకేం తెలుసుగానీ – ఇలారా – నిన్న సాయంత్రం నుండీ యీచేయి ఒకటే పీకుతోంది – నడుస్తే ఆయాసం – గుండెనొప్పి – ఆయనకి చెప్పలేదు బెంగపడ్తారని.

నవీన్: అక్కా యిలాంటిది అశ్రద్ధ చేయకూడదు. ఇప్పుడు వెంటనే నువ్వు E C G తీయించుకోవాలి. మొన్ననిలాగే మా friend వాళ్ళ నాన్న ఆఫీసుకు వెళ్ళినవాడు ఆఫీసులోనే గుండె పోటుతో ఠారుమని పోయాడు.

నారా: నవీన్ – ఏం మాటలవి?

నవీన్: డాక్టర్లు చావు బ్రతుకులతో కుస్తీలు పడ్తారు. సెంటిమెంటాలిటీకి తావు లేదు. మనం రియలిస్టిక్‌గా వుండాలి. అక్కా నువ్వు యిప్పుడే checkupకి డాక్టరు దగ్గఱికి వెళ్ళు. నేను నా drama rehearsals కి వెళ్తున్నా. bye bye.

సీత: ఏమండీ నా ముణుకుల్లో నొప్పి వస్తోంది. Joints వాచినట్లున్నాయి. Arthritis అనుకుంటా. మా friend ఆయుర్వేదమందు తీసుకుంటే మంచిదని చెప్పింది. ఎల్లోపతీ మందులకు side effects వుంటాయిట.

నారా: చూడు సీతా – నీ joints వాచిలేవు. నీకు arthritis లేదు. వుంటే నువ్విలా వుండవు. వయసుతో నీకు కొంచెం వళ్ళు వచ్చింది – అంతే –

సీత: అది సరే అనుకుందాం. కానీ నాకు రోజు రాత్రి వణుకు జ్వరం వస్తోంది. మలేరియా ఏమోనండీ! మొన్న హైదరాబాద్ మీ అక్కగారింటికెళ్ళినప్పుడు దోమలు కుట్టేయి. మలేరియా దోమలై వుంటాయి. ఆంధ్రా అంతా మలేరియాతో తిప్పలు పడ్తున్నారుట. నేను దోమతెర తీసుకెళ్దామంటే విన్నారు కాదు.

నారా: నిజాన్కి వాళ్ళింట్లో దోమలు లేవు. ఈ చలికాలంలో వాళ్ళింట్లో Yardly soap వూరికే వచ్చింది కదాని తెగ రుద్దుకుంటే వళ్ళు చిటపటలాడి వుంటుంది. ఇంక చలీ వణుకూ అంటావూ డిశెంబరు నెలలో fan fullగా పెట్టుకుంటే ఎవరికైనా వస్తుంది. Fan కట్టేయి నీ వణుకు పోతుంది. అనవసరంగా లేని జబ్బులు తెచ్చుకోకు.

సీత: (ఏడుపుగొంతుకతో) నేనెన్ని రోగాలతో బాధలు పడ్తున్నానో మీకేం తెలుసు? (ప్రక్కనున్న పేపరు చదువుతూ) అమ్మ బాబోయ్ – ఇది చదవండి చచ్చేను – ఎలాగ? – మనకేం దారి?

నారా: ఇప్పుడేమైందే?

సీత: ఇది చూడండీ – వీడు AIDS గురించి ఏంవ్రాశాడో! అమ్మో – నాకు ఇమ్యూనిటీ అన్నది బొత్తిగాలేదు. ఎక్కడ ఎవరికి ఏజబ్బు వచ్చినా ముందు నాకొచ్చేస్తుంది. బాబోయ్ యీ అవిఈఖి ఎక్కడ దాపురించిందండీ (ఆలోచించి) ఆ – ఇప్పుడు జ్ఞాపకమొచ్చింది – క్రిందటివారం మేకు గుచ్చుకుంటే Anti Titanus Shot తీసుకున్నానే – అప్పుడు అంటివుండాలి. ( నారాయణ దగ్గఱకు రాబోతాడు) ఆ, ఆ – దగ్గఱకు రాకండి. ఇది highly contagious అయివుంటుంది – ఇప్పుడేం చేద్దాం? ఆ – ఎవ్వరికీ చెప్పకండి మనని వెలేస్తారు. అమ్మో – ఈ ?ఇల్లు ఖాళీ చేయాలో ఏమో! ఈ పరిస్థితుల్లో నవీన్ ని ఎవరైనా పెళ్ళాడుతారా? పోనీ మీరు నాకు డైవర్సు యిచ్చేయండి.

నారా: నీకేమైనా మతిపోయిందా? నీకు AIDS ఏమిటే?

సీత: అయ్యో మీకు తెలీదండీ! మీరు లేకుండా నేనుండగలనా? హాస్పటల్లో కూడా ఎవరూ చూడరా? ఏమిటి తింటానూ? ఎలా వుంటానూ? హరి దేవుడా నేనే దొరికానా నీ AIDSకి? రోజా పూజలు చేసింది వుపవాసాలున్నదీ యిందుకేనా? పిల్లలు పుడ్తే నీ పేరు పెట్టుకుంటానని మ్రొక్కుకున్నానే దయలేదా? వచ్చే నెల నా పాటకచేరీ గోవిందా యేనా? ఇంకా మా అమ్మ పెట్టిన కంచి పట్టుచీర కట్టుకోనే లేదు!

నారా: అయిందా నీ సోది? లేక నీ నోటికి సీలు వెయ్యమంటావా? చదివేస్తే వున్నమతి పోయిందిట. టిటనస్‌షాట్ తీసుకుంటే AIDS రావడమేమిటి? నీతోపాటు వేలుతెగిందని నేను కూడా తీసుకోలేదూ? నాకు ఏమీ రాకుండా నీకెలా వచ్చిందీ జబ్బు?

సీత: అమ్మయ్య! అంతేనంటారా? మరి అస్తమానం నాకే ఏదో రోగం ఎందుకు వస్తున్నట్లు?

నారా: నీకేరోగమూ లేదు. నిక్షేపంలావున్నావు. ఇంకా వెధవ ఆలోచన్లు పెట్టుకోకు.

సీత: అది సరే అనుకోండి. మరీ మరీ మా friends అందరూ నా ముఖంవాడి కమిలి అలావుంది అంటున్నారు. కాస్త పచ్చగా కనబడ్డంలేదూ?

నారా: అబ్బబ్బ – నీ అనుమానాలతో నన్ను చంపుతున్నావు. మనప్రక్కింటి Dr. రోహిణిని పంపుతాను, checkup చేయించుకో.

(నారాయణ వెళ్తాడు. సీత బెంగగా ఆలోచిస్తూ పేపరు తిరగేస్తూవుంటే Dr. రోహిణి ప్రవేశం.)

సీత: రండి – డాక్టరుగారూ మీకోసమే చూస్తున్నా.

రోహిణి: ఏమిటమ్మా – నీకు వంట్లో బావులేదు వచ్చిచూడమని మీఆయన చెప్పివెళ్ళారు.

సీత: ఏమని చెప్పమన్నారు? ఇంత ముదురపెట్టుకున్నారేమని తిట్టకండి. మధ్య తరగతి కుటుంబాలవాళ్ళం. ఘడీ ఘడీకి డాక్టర్లనేంపిలుస్తాం?

రోహిణి: ఇంతకీ మీ సుస్తీ ఏమిటి?

సీత: ఒకటనా? చూడండి కళ్ళు పచ్చగా కనపడ్డంలేదూ? కామెర్లేమో అనుకుంటున్నా. దగ్గూ ఆయాసం – T.B. కాదుకదా? పూజలూ ఉపవాసాలతో తిండి సరిగ్గా తినక malnutrition చేత అయివుండచ్చు. ఇంక ఎడంచెయ్యి జబ్బదగ్గరనుండి పీకుతున్నది. వూపిరితీయడం కొంచెం కష్టంగా వుంది. Heart Attack లోకి దిగవచ్చుననే అనుమానంగావుంది. వీటికి తోడు Arthritis. పైగా సాయంత్రం రోజా temparature వస్తోంది, టైఫాయిడ్ లక్షణమనుకొంటా – ఇంక...

రోహిణి: (మధ్యలో ఆపి) ఇప్పటికివిచాలుగానీ – యివన్నీ మీకు ఎలాతెలుసూ? ఎవరైనా డాక్టరుకి చూపించుకున్నారా?

సీత: ఈమాత్రంతెలీకుండా యిన్నేళ్ళెలా సంసారం చేశాననుకుంటున్నారు? Commonsense. దానికితోడు మాపెళ్ళికి 'Be Your Own Doctor' అనే పుస్తకాన్ని మా చిన్నాన్నగారు ప్రెజెంట్ చేశారు. దాన్ని క్షుణ్ణంగా చదివేను. అంచేత degree లేకపోయినా కొద్దో గొప్పో నేనూ డాక్టరునే!

రోహిణి: అయితే యిన్నేళ్ళు కాలేజీల్లో యింతింత వ్యయప్రయాసలకోర్చి చదువుకోవడం వ్యర్థమంటారు!

సీత: అమ్మమ్మ! అంతమాటనడమే! మిమ్మల్ని పిలిచింది మీరు పెద్దడాక్టరనేకదా?

రోహిణి: సరే అయితే నేను మిమ్మల్ని examine చేసి చూస్తాను.

సీత: లోపలకు రండయితే.

(ఇద్దరూ లోపలిగదిలోకి వెళ్తారు – *background music* వస్తూవుంటుంది. ఇంతలో *phone ring* అవుతుంది. టవల్‌తో చేతులు తుడుచుకుంటూ డాక్టరూ, ముందు సీతా ప్రవేశం. సీత *phone* తీసి)

సీత: Hello – మీరా – ఆ Dr. రోహిణి వచ్చి ఇప్పుడే నన్ను checkup చేశారు. ఆ – ఆవిడతో మీరు మాట్లాడుతారా? O.K.

పిలుస్తాను. డాక్టరుగారూ మా ఆయన మీతో మాట్లాడుతారుట. మీరు మాట్లాడుతూవుండండి — నేను కాఫీ చేసి తీసుకొస్తాను.

**రోహిణి:** Hello — నమస్కారం. ఇప్పుడే మీ ఆవిడను test చేశాను. No-No- ఆవిడకే జబ్బూ లేదు. Just a little common cold & cough. She is a Hypochondriac, అంటే అన్ని జబ్బులూ తనకే— వున్నట్లు వూహించుకుంటోదన్నమాట! ఆ-ఆ నొప్పులకీ వాటికీ మందులిస్తున్నా — భయమేంలేదు. Bye. (వూరికే కూర్చోలేక phoneతీసి ఎవరికో dialచేసి) Hello, Dr. Srinivas — నేను రోహిణిని మాట్లాడుతున్నా — మీ పేషెంట్ శారద test reports ఇవ్వాళే వచ్చాయి. (ఈ sentence అవగానే సీత వెనకనుండి కాఫీతో ప్రవేశం.) Sorry ఆవిడది చాలా advanced stage of Leukemia. దీని ట్రీట్‌మెంట్ చాలా expensive — ప్రయోజనం తక్కువ. అంచేత నేను just pain killers మాత్రం యిస్తున్నా. మిగతాది దైవాధీనం. ఆవిడకు మాత్రం చెప్పకండి demoralize అవుతారు. ఆ — O.K. Bye.

సీత పైన చెప్పిందంతా తన జబ్బుగురించే అనుకుని కృంగి—పోతుంది. వణికే చేతులతో కాఫీకప్పు రోహిణికి యిస్తుంది.

**రోహిణి:** సీతగారూ మీరేమి భయపడనక్కరలేదు. ఇప్పుడే మీఆయ—నతో చెప్పేను. You are fit like a fiddle. మీరు మీకేం జబ్బులేదనుకుంటే you will be free from all these troubles soon!

**సీత:** (స్వగతం) చచ్చేదాన్ని trouble ఏమిటి? Soonట. (గట్టిగా) — ఎంత త్వరలో?

**రోహిణి:** అదంతా మీమీదే ఆధారపడి వుంటుంది. రోజూ exercises చేయండి. ఎక్కువ కారాలు తినకండి — మీకు Acid pain వచ్చినప్పుడల్లా గుండెనొప్పిలా వుంటుంది. భయమేంలేదు. ఎల్లావున్నారో నాకు తెలియచేయండి.

**సీత:** (ప్రక్కగా) నా చావుకబురు ముందు మీకే తెలుస్తుంది. (పైకి) అలాగే.

(రోహిణి వెళ్ళిపోతుంది.)

**సీత:** (చాలా బెంగగా నారాయణ ఫొటో చూస్తూ) నేలేకపోతే మీరెలా బ్రతగ్గలరండీ? నేనులేని మీ బ్రతుకు బేటరీలేని గడియారంలా, సాక్సులేని జోళ్ళలా, పంచదారలేని కాఫీలా, గానంలేని నృత్యంలా తయారవుతుంది కాబోలు. ప్రొద్దున్నే ఆఫీసుకెళ్ళడాన్కి ఎవరు సుప్ర—భాతం పాడుతారు? పెన్నూ, తాళాలూ, పర్సూ యింకెవరు వెదికి పెడ్తారు? సిగరెట్లు త్రాగుతే ఆపుచేసేవాళ్ళుండరు కాబోలు. అయ్యో — ఏంచేయను? అబ్బా — ఏమిటింత నీరసంగా వుంది? నారోజులు దగ్గర పడినట్లున్నాయి.

(నారాయణ ప్రవేశం.)

**సీత:** ఏమండీ.

**నారా:** డాక్టరు నీకేంఫర్వాలేదని చెప్పేరు. భయమెందుకు?

**సీత:** మీకేం భయంగా — బాధగా లేదా?

**నారా:** ఎందుకూ? నాకు ముందేతెల్సు. Everything if going to be fine. చూడు ఇప్పటినుండీ అన్నీ నేనే చూసుకుంటా సరా?

**సీత:** ఏమండీ — నేలేకపోతే మీరు వంటరిగా వుండగలరా?

**నారా:** మహారాజులా! ఏం మీ అక్కగారింటికెళ్ళాలనుందా? Last time నువ్వు మీపుట్టింటికెళ్ళినప్పుడు రెండునెల్లు వుండలేదూ?

**సీత:** అదికాదు. ఈపరిస్థితుల్లో నేనెక్కడికీ మిమ్మల్ని వదలి వెళ్ళను.

**నారా:** అయితే యింక మాట్లాడకుండా కాస్తసేపు rest తీసుకో. ముఖం ఎలా వుందో చూసుకున్నావా? కళలేదు.

**సీత:** (ప్రక్కగా) ప్రేతకళ.

**నారా:** ఏమిటీ — ఏమైనా తాగుదూగాని వుండు తెస్తా (లోపలకి వెళ్తాడు).

**సీత:** ఏంలేదు. (ప్రక్కగా) నేలేకపోయినా మాఆయన సంతోషంగా యిలాగే వుండాలి. అవును ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకోవాలి. అసలే ప్రవరాఖ్యులు ఆయనకి పెళ్ళెలా అవుతుంది? నా అన్నవాళ్ళు కూడా లేరు. నేనే సరిఅయినదాన్ని చూసి ఆయన ప్రేమలో పడేట్లు చేయాలి. ఈపెళ్ళి fixచేసి మరీచావాలి. ఆయన వృత్తిఅమాయ—కులు. ఏలూసీలాంటిది వలవేసిందంటే, అమ్మో — ప్రొద్దుటే కాఫీ అయినా చేసివ్వదు సరికదా — దానికిచేయాలి. 'వనజ' అయితేనో? ఆయన్ని నిలువనిస్తుందా? రోజుకోచీర కొనమని వేధిస్తుంది. పాపం, ఎక్కడనుండి తెస్తారు? 'సరళ' అయితే ఎలా వుంటుంది? ఆ — స్టైలుగా బావుంటుంది. ఆయనకు నచ్చుతుందేమో చూడాలి. గిరిజ కూడా పర్వాలేదు. లక్ష్మి? శారద? రజని.....?

**నారా:** (స్టేజిమీదకు పళ్ళరసంగ్లాసుతో వస్తూ) సీతా — ఏమిటి ఆలో—చిస్తున్నావు? ఆ juice తాగు, అనవసరం worries పెట్టుకోకు. సినిమాకు tickets కొన్నాను, వెల్దాం తయారవు.

**సీత:** అబ్బా — ఇప్పుడేం సినిమా బాబూ.

(అదే సమయాన్కి సరళ ప్రవేశం)

**సీత:** Hello సరళా — ఎన్నాళ్ళకి మామీద దయ? బావున్నావా?

**సరళ:** నేబానేవున్నాను. నువ్వేమిటి అలావున్నావు? బావగారితో దెబ్బలా—డుతున్నావా ఏమిటి? ఆయనకూడా అదోలా వున్నట్లున్నారు!

**సీత:** ఆ — ఏంలేదు. ఆయన 'హమ్, తుమ్ ఔర్ వో' సినిమాకి టిక్కట్లు కొన్నారు. నాకు రావాలని లేదన్నానని అలిగేరు.

**సరళ:** అది మంచిపిక్చరని విన్నానోయ్. ఎందుకెళ్ళవ్?

**సీత:** నువ్వు చూశావా?

**సరళ:** మొన్ననే నేనూ, గిరిజ వెళ్ళాలనుకొన్నాం. టిక్కట్లు దొరకలేదు.

**సీత:** అలాగా! అయితే నువ్వు ఆయనతో సినిమాకెళ్ళు. అనవసరంగా tickets waste ఎందుకు? ఏమండీ — మా సరళను సినిమాకి తీసుకెళ్ళండీ.

**సరళ:** చాల్లే, వూరుకో! నీకోసం టిక్కెట్లు తెస్తే నన్నెళ్ళమంటావేంటి?

**సీత:** మరేంఫర్వాలేదు. నాకసలు తలనొప్పిగావుంది. సినిమా చూసే ఓపికలేదు. ఆయనకి చూడాల్నివుంది. నువ్వు చూడాలనుకుం—టున్నావు. నువ్వెళ్ళి పుణ్యంకట్టుకో తల్లీ. ఏమండీ సినిమాకి మా సరళని తీసుకెళ్ళండీ, నాకు నీరసంగా వుంది రాలేను.

**నారా:** పోనీ — ఎవరమూ వెళ్ళొద్దు.

**సీత:** అలా ఎందుకు? టిక్కెట్ల డబ్బు దండుగ చేయడం? సరళా నీకు మీ బావగారితో సినిమాకి వెళ్ళడాన్కి నీకు అభ్యంతరమా?

**సరళ:** అభ్యంతరమనికాదు. నువ్వలా అడుగుతే ఏంచెప్తాను?

**సీత:** నేను— పెద్దదాన్ని చెప్తున్నాగా — ఏం ఫరవాలేదు వెళ్ళు.

**నారా:** సీత తనమాట చెల్లేవరకూ వూరుకోదు. సరళా రండి వెల్దాం. ఆలశ్యం చేస్తే లేటవుతాం. వస్తాం మరి — హాయిగా పడుకో.

**సరళ:** (సంకోచిస్తూ) వెళ్ళాలంటావా? సరే — సరే.

(నారాయణ, సరళ నిష్క్రమణ)

* * * *

(అదే సీను క్రొద్దిరోజుల తర్వాత. సీత బెంగగా కూర్చుని వుంటుంది. సరళ ప్రవేశం.)

**సరళ:** సీతా — ఏమిటి అలావున్నావు? ఇవాళ cooking class వుంది మర్చిపోయావా?

**సీత:** నా వంట్లో బావులేదు నువ్వెళ్ళు. అయినా యిప్పుడ్నుంచే ఏంఖం—గారు? ఇంకా చాలా time వుందిగా?

**సరళ:** తెలుసు, కాస్సేపు నీతో గడపాలనే వచ్చేను.

**సీత:** (స్వగతం) ఈవాళ ఆయన లంచికి వస్తానన్నారు. సరళను యింట్లో—వుంచి నేనేదో వంకతో బయటకు వెళ్తే వాళ్ళిద్దరూ వంటరిగా కలిసే

అవకాశం దొరుకుతుంది. ఇలా నాలుగైదుసార్లు కలిస్తే తప్పక సరళతో ప్రేమలో పడ్తారు. (పైకి) సరళా – నాకో చిన్న వుపకారం చేస్తావా?

సరళ: ఏమిటి?

సీత: నాకు ఇప్పుడు డాక్టరు దగ్గరకెళ్ళాల్సిన అవసరముంది. ఆయన లంచికి వస్తానన్నారు.అన్నీ table మీదే వున్నాయి. కాస్త వేడిచేసి వడ్డించడమే.

సరళ: సరే – నాకూ యిప్పుడేం పనిలేదు. నువ్వెళ్ళిరా – బావగార్ని ఏలోటూ రానీయనులే.

*(సీత thanks చెప్తూ వెళ్తుంది) సరళ ఏంతోచక phone తీస్తుంది. Dial చేస్తే ఏదో cross connection.*

సరళ: అబ్బ ఎప్పుడూ cross connections! ఎవరో తెలుగువాళ్ళలా వున్నారు. (కొంచెం సేపయ్యాక మళ్ళీ dial చేసి) Hello – మనకి cross connection వస్తున్నట్లుంది. మీరు కాస్త phone disconnect చేస్తారా? నేనిందాకట్నుంచీ try చేస్తున్నా Oh! I see - (కొన్ని నిముషాల తర్వాత మళ్ళీ dial చేసి) చూడండి – ఇంకా మీ బాతాఖానీ అవలేదా? ఏమిటీ అరగంటనుండీ ఆ అమ్మాయితో నానాచెత్తా సినిమా dialogueల్లా మాట్లాడుతున్నారు. మీ తీరు చూస్తే యిది అయ్యేట్లా లేదు..... What?? జాగ్రత్తగా మాట్లాడండి. మీ మాటలు వింటూ కూర్చునే వోపికా తీరికా నాకు లేవు – మధ్య నాకెందుకు జెలసీ? Phone disconnect చేస్తే సంతోషిస్తాను.

వ్యక్తి: Hello Miss middle number – మీ గొంతు కోపంలో కూడా ఎంత మధురంగా వుంది! ఆ – ఆ –బావుంది అన్నాను కదాని మరీ కోపపడకండి. అదీ – అలా నవ్వాలి – 'నీవెవ్వరివో చిరునవ్వులతో నీరూపు కాదు గొంతు ననుమంత్రించే.' phone పెట్టేయకండి – By the way Miss – నేమాట్లాడుతున్నది girl friendతో కాదు. మేం రేపో డ్రామా వేస్తున్నాం. కారణాంతరాలవల్ల మా heroine రాలేకపోయింది. అంచేత చిన్న పోర్షన్ ఫోనులో రిహార్సల్సు వేయవలసి వచ్చింది. ఫోను ఇంతసేపు use చేసినందుకు మీకు inconvenience కలుగచేసినందుకు చాలా సారీ.

సరళ: It is O.K. నేనుకూడా అంత rude comment చేయ వలసిందికాదు. excuse me.

నవీన్: దాందేముంది, మీతో మాట్లాడే అవకాశం దొరికింది. వీలయితే 24న మా డ్రామా చూడ్డానికి I T Auditoriumకి రండి.

సరళ: I T Auditorium అంటున్నారు. I T Commissioner నారాయణగారు మీకు తెలుసునా?

నవీన్: ఆయన తెలీకపోవడం ఏమిటీ? అతను స్వయాన మా సీతక్క మొగుడు, నా బావ.

సరళ: నిజంగా? సీత నా best friend.

నవీన్: I see - nice talking to you.

సరళ: Bye.

*(మళ్ళీ phoneలో ఎవరితోనో మాట్లాడుతూ వుంటుంది. అయ్యేక తలుపుచప్పుడు వినిపిస్తుంది. తలుపు తీసేంతలో తలుపుని కొట్టబోయి, సరళని కొట్టేనంత పని చేసి లోపల పడబోయి నిలద్రొక్కుకుంటాడు నవీన్.)*

సరళ: ఏయ్ మిస్టర్ – ఎవరు మీరు?

నవీన్: (తన పరిస్థితికి కాస్త తడబడుతూ) నేను మిమ్మల్ని మీరు అనుకోలేదు.

సరళ: చాలా బావుంది. నేను నేను కాదా? మీకెవరు కావాలి?

నవీన్: నాకా? ఎవరూ అక్కరలేదు.

సరళ: అయితే ఎందుకొచ్చేరు? మీకేం పని?

నవీన్: పనా? ఏంలేదు. ఆకలయితే ప్రక్కనే వుందికదా భోంచేసివెళ్దామని వచ్చా.

సరళ: ఏమిటీ! ఆకలైతే యిలా ఎవరింటికి పడ్తే వాళ్ళింటిలో జొరబడి భోంచేయాలనుకోవడం ఏమిటీ? చూడబోతే పెద్దమనిషిలా ఉన్నారు.

నవీన్: అది కాదు – అసలు మీరెవరు?

సరళ: ఆ ప్రశ్న అడగాల్సింది నేను. మా ఇంటిలో చొరబడి నన్నే ప్రశ్నలేస్తున్నారే!

నవీన్: మీ యిల్లా?

సరళ: ఏం మీ యిల్లా?

నవీన్: యింతవరకూ అలాగే అనుకున్నా. ఈ మిస్టరీ మా సీతక్క వచ్చేవరకూ తేలేటట్లు లేదు.

సరళ: సీత మీ అక్కయ్యా? అయితే మీరు నవీన్ అనుకుంటా. ఆ మాట ముందే చెప్పొచ్చుగా?

నవీన్: మీరు నన్ను చెప్పనిస్తేనా? మిమ్మల్ని చూడగానే అనుకున్నా – మీరు అక్క friend సరళ ఏమోనని. Am I correct?

సరళ: అవును. మన పరిచయం ఫోనులో వాదోపవాదాలతో మొదలైంది. తమాషాగా సినిమాల్లోలా లేదూ?

నవీన్: నిజమే – వాళ్ళు కూడా నిజజీవితాల్లో ఘట్టాలనే కదా తీసుకుంటారు. అక్క ఎక్కడ?

సరళ: 'వంట్లో బావులేదు. డాక్టరు దగ్గఱకెళ్ళాలి. నువ్వింట్లో వుండి బావగారొస్తే అన్నం వేడి చేసి వడ్డించ'మని పురమాయించి మరీ వెళ్ళింది. ఆయనింకా రాలేదు. మీకాకలి అన్నారుగా వడ్డిస్తానురండి.

నవీన్: అన్నదాతా సుఖీభవ. ఖంగారు లేదు. కొంచెంసేపయ్యాక తింటాను. ఇలా మీతో మాట్లాడుతూవుంటే నిద్రాహారాల్లేకుండా రోజులు గడిపేయగలను.

సరళ: అహో! ఇది ఏనాటకంలో డయలాగ్?

నవీన్: చూశారా – చూశారా – మీ sense of humor నాకెంతో నచ్చింది. ఇలా మీ కళ్ళల్లోకి చూస్తూ మీమాటలు వింటూ ఏళ్ళు గడపాలని వుంది.

సరళ: బావుంది – బావుంది – నేను కళ్ళు తెరచి అంతకాలము వుండగలగొద్దూ? పోనీ – ఇంకేమైనా మాట్లాడండి.

నవీన్: . . . . . . .

సరళ: మాట్లాడరేమిటి?

నవీన్: ఏం మాట్లాడాలో తెలియక.

సరళ: ఎందుకు తెలియటం లేదు?

నవీన్: నిజం చెప్పమంటారా?

సరళ: బావుంది. పాతాళభైరవి సినిమాలోలా – నిజం చెప్పమంటారా – అబద్దం చెప్పమంటారా అని. నిజమే చెప్పండి.

నవీన్: కోపం తెచ్చుకోరుగా?

సరళ: నాకూరికే మాటిమాటికీ కోపమొస్తుందని ఎందుకనుకుంటున్నారు?

నవీన్: అందమయిన అమ్మాయిల ముక్కు చివర కోపముంటుంది. వాళ్ళతో చాలా జాగ్రత్తగా మసలాలి అని మా అమ్మమ్మ అంటూవుండేది.

సరళ: మీ అమ్మమ్మగారు యింకా ఏమిటి చెప్పారు?

నవీన్: అమ్మో – చాలా చెప్పేరు. అవన్నీ వినాలంటే ఓ జీవితకాలం పడ్తుంది. మీకు చెప్పాలనేవుంది – వింటారా?

సరళ: (నవ్వునాపుకుని) ఇప్పుడొద్దులెండి. అసలు సంగతి చెప్పలేదు.

నవీన్: చెప్పక తప్పదంటారా? మీ దగ్గర చాలా తెలివిగా మాట్లాడాలని మిమ్మల్ని నవ్వించే కబుర్లు చెప్పాలని మిమ్మల్ని కదలకుండా యిక్కడే గంటలతరబడి కూర్చునేట్లు చేయాలనే కోరిక నాలో ప్రబలంగా నాటుకుంది. కానీ మిమ్మల్ని చూస్తూవుంటే నానోట మాటే రావడం లేదు. కూర్చోలేను – నుంచోలేను.

సరళ: 'గుండె గొంతుకలోన కొట్లాడుతున్నాది – కూకుండరాదు కూసంతసేపూ' (అని రాగం తీస్తుంది)

నవీన్: ఎంత మధురంగా వుందీ రాగమూ భావనా.

సరళ: అది సరేకానీ – నా classకి late అవుతుంది. నేవెళ్ళాలి. సీత వస్తే చెప్పండి.

నవీన్: అప్పుడే వెళ్ళిపోవాలా? మళ్ళీ ఎప్పుడొస్తారు?

సరళ: రోజూ వస్తూనే వుంటా Bye.

(lights off & on)

కొన్ని రోజుల తర్వాత. సరళ — నవీన్

నవీన్: సరళా మనం యిలా రోజూ కలుసుకోకపోతే నాకే పనీ చేయపుట్టదు.

సరళ: పనులు చేయకుండా వుండడాన్కి ఎత్తులు వెదుకుతున్నారా?

నవీన్: ఛ లేదు, నిజంగా! అన్నట్లు సరళా మా ప్రక్కింటి పంకజం లేదూ? ఆమె ఎప్పుడూ నన్ను ఆకర్షించాలని చూస్తుంది.

సరళ: ఈ మగాళ్ళకున్న జబ్బే యిది. కాస్త forwardగా వుండేసర్కి ఏమేమో వూహించుకుంటారు.

నవీన్: అలా ఎందుకనుకుంటావ్? ఆమె నన్ను చూసి అదోలా నవ్వు–తుందెప్పుడూ.

సరళ: అదోలా అంటే ఎలా?

నవీన్: అబ్బ నీకెలా చెప్పాలి? అది కాదు సరళా — ఆమె రోజు రాత్రి 12 గంటలకి నాకు phone చేస్తుంది.

సరళ: పాపం! పగలంతా పన్లతో తీరికవదేమో. అదీ కాక టెలిఫోన్ కనెక్షను అంతవరకూ దొరికివుండదు.

నవీన్: అయ్యో ఖర్మ. పోనీ యిది నీకు తెలుసా? పంకజం వాళ్ళమ్మ దాని పెళ్ళి విషయమై మా సీతక్కని కదిపిందట.

సరళ: పంకజం పెళ్ళికోసం సీతనెందుకు కదపడం? అది కదలలేదా? కొయ్యబారి పోయిందా? నాకేం అర్థం కావటంలేదు.

నవీన్: కదపడమంటే అడగడం.

సరళ: ఏమని అడిగింది?

నవీన్: పంకజాన్ని నవీన్‌కి యిచ్చి చేస్తే ఎలావుంటుందీ అని?

సరళ: ఏం చేస్తే?

నవీన్: పెళ్ళి చేస్తే ఎలావుంటుందీ అని.

సరళ: ఎలా వుంటుంది?

నవీన్: వుప్పు లేని పప్పులా, ఇంకు లేని పెన్నులా, కాటుక లేని కళ్ళలా.

సరళ: చాలు చాలు ఆపండి.

నవీన్: నా పెళ్ళి మాట వింటే నీకేం యిదిగా లేదా?

సరళ: నాకెందుకు 'ఇది'?

నవీన్: నిజం చెప్పు — మనగురించి నువ్వేం అనుకోలేదా?

సరళ: అనుకుని ఏంలాభం? మనం ఒక కులంకాదు. మీ అక్కా బావా ఒప్పుకుంటారా?

నవీన్: మన ఆశలూ ఆశయాలూ ఒకటైనప్పుడు మననెవ్వరూ ఆపు చేయ–లేరు. సహృదయంతో ఆశీర్వదిస్తారా సరే సరి లేకపోతే రిజిస్ట్రారాఫీసు వుండనే వుంది. నా కాళ్ళమీద నేను నిలబడగలను.

సరళ: మీలాంటి మంచి మనిషికి అర్థాంగినయ్యే అదృష్టం కన్నా నాకింకేం–కావాలి?

నవీన్: (తన చేతి వుంగరం తీసి సరళకు తొడుగుతూ) యిది మా అమ్మ వుంగరం. ఇదే మన engagement ring అనుకో. సీతక్క చూస్తే గ్రహిస్తుంది. లేదా నువ్వే చెప్పు.

సరళ: సరే.

(Lights off & on)

(టేబుల్‌మీద బోలెడు మందులుంటాయి.)

సీత: అబ్బా కాళ్ళు తెగ పీకుతున్నాయి. (అద్దం చూసుకుంటూ) కళ్ళు కూడా లోతుకు పోయాయి. తిండి బొత్తిగా సహించడం లేదు. నా రోజులు దగ్గఉపడినట్లున్నాయి. గమ్మున ఆయన ఎవరో ఒకర్ని ప్రేమిచేట్లు చేయాలి. నిజమైన ప్రేమ అంటే నాది. ఇది చరితార్థం.

(నారాయణ ప్రవేశం.)

నారా: సీతా — ఏమిటి ఇవాళ cooking classకి వెళ్ళడం లేదా? సరదాగా నలుగురితో తిరిగితే జబ్బూ గిబ్బూ అన్నీ పోతాయి. అలా బెంగగా 24 గంటలూ కూర్చుంటే ఎలా?

సీత: పోనీ అలా అయితే గిరిజా వాళ్ళింటికి వెళ్దామా?

నారా: అబ్బా వాళ్ళింటికా? ఆవిడ జలగలా వదలదోయ్.

సీత: ఛ — అలా అనకండీ — గిరిజకుమీరంటే ఇష్టం.

నారా: అదే నా భయం. ఇంతకీ ఆవిడ పెళ్ళెందుకు చేసుకోలేదుట?

సీత: మీలాంటి సహృదయుడైన పురుషుడు దొరక్కట. మీలాంటి వాళ్ళు దొరికితే తప్పక చేసుకుంటుందిట. ఏం మీకెందుకావిడ నచ్చలేదు?

నారా: నాకు నచ్చడం నచ్చకపోవడంతో ప్రమేయమేమిటి? నేనేం పెళ్ళి–చూపులకెళ్తున్నానా?

సీత: అలాగే అనుకోండి.

నారా: సీతా అర్థం పర్థం లేకుండా మాట్లాడకు. ఏం మాట్లాడొచ్చో ఏం మాట్లాడకూడదో కూడా తెలీదు.

సీత: సారీ బాబూ — అలక్కండి — పదండి వెళ్దాం.

(కూర్చుని వున్న నారాయణ చెయ్యిపట్టి లాగుతూవుంటే సరళ ప్రవేశం)

సరళ: అ–ఆ– నేను తప్పు timeకి వచ్చినట్లున్నా — ఇంట్లో ఏంతోచకపోతే బయలుదేరాను.

సీత: రారా — మాకూ ఏంపని లేదు. తోచక ఏంచేయాలా అని ఆలోచిస్తున్నాం. నువ్వొచ్చి రక్షించావు. మీ బావగారు సరళ రావటంలేదేమిటని నాల్గురోజులబట్టీ ఒకటే గొడవ. నేనందరితోటి పోట్లాడుతానని ఆయన అనుమానం.

నారా: సరళ గురించి నేనెప్పుడడిగేనూ?

సీత: ఫర్వాలేదులెండీ — అదేమీ అనుకోదు. ప్రేముంది కాబట్టి, కావలసి–నవారు కాబట్టి అడిగేరు. ఆప్తులగురించి అడగడంలో తప్పేమిటి? రా కూర్చో — బావగారితో మాట్లాడుతూవుండు ఒక్క నిమిషంలో కాఫీ కలిపి తెస్తా.

నారా: సీతా నువ్వు కూర్చోవోయ్ మీ friendతో కబుర్లు చెప్తూ — కాఫీ నేచేసితెస్తా.

సీత: బావుందండీ — నేనుండగా మీకా అవసరం రాదు. కానీ సరళా చూశావా మీ బావగారు ఎంత మంచివారో?

సరళ: అవును సీతా — నువ్వు చాలా అదృష్టవంతురాలివి.

సీత: నువ్వేం తక్కువ అదృష్టవంతురాలివి కాదుకానీ, నీకూ పడ్తుంది ఈ అదృష్టం.

సరళ: ఏమిటన్నావ్? (స్వగతం) సీత ధోరణే సీతది. ఎంతచూపిం–చినా నావేలు దాని వుంగరమూ చూడనే చూడదు. బావగార్కి directగా మా సంగతి చెప్పి ఏదో వో దారి చూపించమంటాను. (పైకి) నాకూ తలనొప్పిగా వుంది. వేడి కాఫీ తాగాలనుంది. సరే తీసుకురా. (సీత లోపలకు వెళ్తుంది) నారాయణగారూ నాకు మీ సహాయం కావాలి. సీత ఎలా react అవుతుందో నాకు తెలియదు. నేనూ నవీన్ ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం. మీ సహకారం కావాలి.

నారా: మీ యిద్దరి మనసులూ కలిసేక మా ఆశీర్వాదం తప్పక వుంటుంది.

(సీత వెనకనుండి కాఫీ కప్పులతో ప్రవేశం — సరళ, నారా–యణ ఆమెను చూడరు.)

నారా: ఇద్దరూ ప్రేమింతుకున్నారూ అంటే విడతీసే తత్వం కాదు సీతది — She has a broad mind.

సీత: ఏమిటి ప్రేమ — పెళ్ళి అంటున్నారు?

సరళ: ఆ — ఏంలేదు. Intercaste marriages మీద నీ opinion ఏమిటి?

సీత: (స్వగతం) అమ్మో! ఘటికురాలే, నాచేతే చెప్పించాలని చూస్తోంది. సరేకానీ. (పైకి) ఈ రోజుల్లో కూడా రెండో పెళ్ళి — intercaste అనుకునేవాళ్ళెవరూ? మనసు కలిస్తే మనువు. ఏమంటారండీ?

నారా: సరళా నేచెప్పలేదూ? మా ఆవిడది చాలా విశాలహృదయమని. సీతా నువ్వు గ్రేటోయ్. మరి సరళపెళ్ళికి నువ్వొప్పుకుంటావా?

సీత: ఇప్పుడప్పుడే పెళ్ళికేం ఖంగారు? నే 'వూ' అన్నానుగా? కొన్ని రోజులాగండి ఏమంటావు సరళా? ఖంగారుపడి యిప్పుడే చేసేసుకుంటే ప్రజలు సరళను దుయ్యబడతారు.

సరళ: అదీ నిజమే. నీలా అందరూ సహృదయులు కారు. పోనీ గుట్టుగా రిజిస్టరు మేరేజి చేసేసుకుంటే ఎలావుంటుంది?

సీత: (అయిష్టంగా) నువ్వంత పర్టిక్యులర్ అయితే సరే. ఏమండీ మీకు బాధగా వుందా?

నారా: బాధా? నీకు లేని బాధ నాకెందుకు? అయినా పెళ్ళంటే సరదా. నాకసలు కులమతాల్లో నమ్మకం లేదు.

సరళ: మీరిద్దరూ యింత ఆదర్శవాదులని నాకు తెలీయదు. సీత జాగాలో ఇంకెవ్వరైనా వుంటే ఎంత గొడవ చేసేవారో. మీలాంటి స్నేహితులుండడం నా అదృష్టం. ఈ శుభవార్త యిప్పుడే ఇంట్లో చెప్పివస్తాను. సరేనా. (నిష్క్రమణ)

నారా: సీతా పద. లేటవుతోంది గిరిజా వాళ్ళింటికి వెళ్దాం.

సీత: ఇంకెందుకు? ఇప్పుడవసరంలేదు.

నారా: అదేమిటే? ఇందాకేగా వెళ్ళితీరాలన్నావు.

సీత: ఓ అదా – అది పెళ్ళి నిశ్చయమవక పూర్వం.

నారా: అంటే నీ వుద్దేశ్యము? అమ్మ దొంగా – గిరిజను పెళ్ళికూతుర్లా చూడాలనుకుని planవేశావు కదూ?

సీత: అదే అనుకోండి – కానీ సరళే better లెండి. మనలో కలిసిపోతుంది. మీ chioce బావుంది.

నారా: నా choice కాదు. ఈవిడదే.

సీత: సరే అలాగే అనుకుందాం – మీరుత్తి నంగనాచులు పాపం. అమ్మో – నా పళ్ళేమిటి యిలా గిట్టకరుచుకుంటున్నాయ్.

నారా: పుప్పి పన్నో ఏమో? లేక జ్ఞానదంతమా?

సీత: కాదు – లుకేమియా – blood cancer – ముదిరిపోయింది నా రోగం. నా కర్తవ్యం కూడా అయిపోయింది. ఇంక నా చావు నేడో రేపో అనుకుంటా. నాకంతా తెలుసు నారోజు దగ్గఱ పడింది. ఆరోజు డాక్టరుగారు మీకు ఫోనులో చెప్పిందంతా విన్నాను.

నారా: నాకు డాక్టరుగారు ఏం చెప్పేరు? నువ్వేమిటి విన్నావు? నీకేం జబ్బు? వుండు ఆవిడని ఇప్పుడే పిలుస్తాను (లోపలికి తొంగిచూసి) నవీన్ నువ్వెళ్ళి Dr. Rohiniని వెంటనే తీసుకునిరా – మీ అక్క మళ్ళీ గొడవ చేస్తోంది.

సీత: నాదగ్గర యింక దాచడాన్కి ప్రయత్నించకండి. నాకు లుకేమియా అని నాకు చాలా కాలం నుండి తెలుసు.

నారా: అయ్యయ్యో! నీకు లుకేమియా ఏమిటే? శుభ్రంగా వున్నావని ఆవిడంటేనూ.

సీత: ఏమండీ మీకు తెలీదా నేచచ్చిపోతున్నట్లు! చూడండి నా కళ్ళు – తాకండి నా వళ్ళు – అయ్యో నా పళ్ళు.

నారా: తీసుకురానా దిళ్ళు – ఆపు ఆ తిరుగుళ్ళు – కూర్చుని తిను యీ పళ్ళు.

సీత: వేళాకోళం కాదండీ – Ambulanceని పిలవండి. ఎమర్జెన్సీలో చేర్పించండి, అమ్మో నొప్పి.

నారా: ఎక్కడ? ఎందుకు?

సీత: ఎక్కడేమిటండీ? వళ్ళంతా – కాలు, తల, నడుం. అబ్బా కాళ్ళు డీలాగా అవుతున్నాయి. చాలా నీర్సంగా వుంది.

నారా: నిద్రాహారాలు మానేసి 24గంటలూ లేని జబ్బులు వున్నాయనుకుంటూవుంటే అలాగే వుంటుంది. అసలు తిండి సరిగ్గా తిని ఎన్నాళ్ళవుతుంది? కాస్త పాలయినా త్రాగు.

సీత: నేను కేన్సరుతో నేడోరేపో అని వుంటే పాలు త్రాగు నయమౌతుంది అంటారేమిటండీ! అంత సులభమయితే ఎంత బావుండేది.

నారా: చూడు – ఆఖరిసారిగా చెబుతున్నా – నువ్వుత్తి Hypochondriacవి. నీకే జబ్బూ లేదు. అన్ని జబ్బులూ నీకే వున్నాయనుకోడమే నీ జబ్బు, అదే డాక్టరు చెప్పింది. నువ్వు మింగే కేప్సూల్సన్నీ ఖాళీవి, నీకే జబ్బూ లేదు తెలుసుకో.

సీత: నన్ను మభ్యపెట్టకండి. నాకంతా తెలుసుమొర్రో అంటే వినరేమిటీ?

(డాక్టరు రోహిణి ప్రవేశం)

నారా: నమస్కారం – రండి డాక్టరుగారూ.

రోహిణి: ఏమిటమ్మా – మళ్ళీ ఏదో గొడవ చేస్తున్నావుట.

సీత: ఇంక దాచి లాభం లేదు డాక్టర్, నిజం చెప్పేయండి. నాకు లుకేమియా అని నాకు తెలిసిపోయింది. మీరు ఆరోజు మాయింట్లో ఫోనులో ఆయనతో చెప్పిందంతా విన్నాను.

రోహిణి: What? మీకు లుకేమియా అని ఎవరన్నారు? మీరు ఎవరు ఎవరితో మాట్లాడుతూవుంటే విన్నారు?

సీత: నాకంతా తెలుసండీ – ఇంకా ఎన్నాళ్ళు బ్రతుకుతానో చెప్పండి.

రోహిణి: అమ్మో – మీరెన్నాళ్ళు బ్రతుకుతావో తెలీదుకానీ – మీ అనుమానాలతో మమ్మల్ని చంపుతున్నారు. అసలు సంగతేమిటి?

సీత: Last month మీరు నన్ను cheeck up చేశాక మా ఆయన phone చేశారు మీతో మాట్లాడతానని – మీరు మాట్లాడుతూ వుంటే నేకాఫీ చేయడాన్కి లోపలకెళ్ళేను. నేను లేననుకుని మీరు ఆయనతో నాజబ్బు ఎంత ముదిరివుందో చెప్పేరు. నేను లుకేమియాతో బాధ పడుతున్నట్లు నాకు చెప్పవద్దన్నారు – కానీ అప్పటికే కాఫీతో తిరిగొచ్చిన నేను అన్నీ విన్నాను.

రోహిణి: My goodness - what a mess! చూడండి – నేను మీ ఆయనతో రెండే రెండు sentences మాట్లాడేను. మీరు ఆరోగ్యంగా వున్నారని ఒకటీ, రెండోది మీరు Hypochondriac అనీ. ఆ తర్వాత పనేంలేక నేను నా colleague Dr. శ్రీనివాస్‌కి ఫోను చేసి 'శారద' అనే ఇంకో పేషెంటు గురించి మాట్లాడేను. ఆవిడ మా యిద్దరికీ పేషెంటు – ఆవిడకు లుకేమియా, మీరు విన్నది ఆమె గురించి – వెనకనుండి సగం సగం వింటే వచ్చే నష్టాలు చూశారా?

సీత: అలాగా? అయితే నాకు రోగలక్షణాలన్నీ వున్నాయే – అదెలా?

రోహిణి: ప్రతిమనిషీ కూడా నాకూ జబ్బూ జబ్బూ అనుకుంటే అలాగేవుంటుంది. లేదనుకుంటే వుండదు. మీ జబ్బులూ బాధలూ Auto suggestionsవల్ల వచ్చినవే. మీకు ఏ జబ్బూ లేదు నిజాన్కి. అనవసరంగా worry అవకండి.

సీత: అంతకంటే నాకేంకావాలి? ఎవ్వరైనా తీరని జబ్బులు రావాలనుకుంటారా?

రోహిణి: అయితే నా మాట విని మందులు మానేసి నాకే జబ్బూ లేదు అని నమ్మండి.

సీత: తప్పకుండా! బుద్ధి వచ్చింది.

రోహిణి: వస్తామరి.

సీ.నా. Thank you doctor.

(రోహిణి వెళ్తుంది. సరళ ప్రవేశం)

సీత: అమ్మ బాబోయ్ – ఈ సరళనెలా వదుల్చుకోవడం?

సరళ: హాయ్ సీతా – ఏమిటి బావగారు చాలా హుషారుగా వున్నారు? మాఇంట్లో నా పెళ్ళి సంగతి విని అంతా సంతోషించేరు. అందరూ సీతా నిన్ను పొగిడినవాళ్ళే. మంచిరోజు చూసుకు రిజిస్ట్రారాఫీసుకు వెళ్దాం. ఏమంటారు బావగారూ?

నారా: నేను రెడీ.

సీత: చూడు సరళా – నిన్న పొరపాటున సరే అన్నా – దాన్ని పట్టుకు కూర్చోకు. నేనుండగా ఈ పెళ్ళి జరగదు.

సరళ: నిన్న అంత వుదార బుద్ధితో అవునన్నదానివి యివాళ యిదేం రోగం?

సీత: ఏ రోగమూ లేదు కాబట్టే వల్లకాదంటున్నా. మర్యాదగా వెళ్ళిపో. ఇంకెప్పుడూ మా యింటికిరాకు.

సరళ: బావుంది. అన్నీ నీ యిష్టమేనేమిటి? పెళ్ళి చేసుకునేవరకూ నేవె-ళ్ళను. నారాయణగారూ చూడండీ – నిన్న పెళ్ళికి సరే అని ఈరోజు వల్లకాదంటున్నాది సీత.

నారా: హా! అదేమిటి సీతా? నిన్ననేగా వప్పుకున్నావ్?

సీత: అది నిన్న. అప్పుడు బ్రతుకుతాననుకోలేదు. సరే అన్నా – అయినా నేనుండగా అలా అడగడాన్కి మీమనసెలా వప్పుకుంది?

నారా: బావుంది, ప్రేమించుకున్నవాళ్ళు పెళ్ళిచేసుకుంటాననడం తప్పా? నీది విశాలహృదయమనుకున్నా.

(నవీన్ దూసుకుని స్టేజి మీదకు వస్తాడు)

నవీన్: నేనంతా విన్నాను. అక్కయ్యా నువ్వెంతో ఆదర్శవంతురాలనుకున్నాను.

సీత: నవీన్ నువ్వుకూడానా? నేబ్రతికుండగానే ఈ పెళ్ళా?

నవీన్: అవును. నువ్వు అనుమతి యివ్వకపోయినా, బెదిరించినా సరే ఈ పెళ్ళి జరుగుతుంది. నేను సరళకు మాటిచ్చేను. మాపెళ్ళి ఎవరూ ఆపలేరు.

నారా: నవీన్ – నేను దగ్గరుండీ మీ పెళ్ళి జరిపిస్తా.

సీత: ఏమిటి మీరందరూ అంటున్నది? ఎవరి పెళ్ళి? ఎవరితో?

నారా: బావుంది. మతికూడా పోతున్నదా ఏమిటి? ఇంకెవరి పెళ్ళి? నిన్న సరళతో నవీన్ పెళ్ళి ఒప్పుకున్నావు. ఇవాళ కాదంటున్నావు. ఈమధ్య నీ తీరేం నాకు బోధపడ్డం లేదు.

సీత: అయితే మీరు సరళా నవీన్ల పెళ్ళిగురించి మాట్లాడుతున్నారా?

నారా: లేకపోతే నా పెళ్ళిగురించి అనుకుంటిన్నావా?

సీత: మరే.

నారా: ఏమిటీ?

సీత: సరే – మీ అందరికీ యిష్టమయితే నాదేముంది? కానీండి.

సరళ: నాకు తెలుసు – నన్నేడిపించడాన్కి అలా అన్నావుకదూ? నన్ను నిజంగా హడలగొట్టేసావు.

సీత: అడపడుచంటే ఏంటనుకున్నావ్? అర్ధమొగుడ్ని జాగ్రత్త.

నవీన్: మా అక్క చాలా మంచిది.

సీత: పొగడ్తలు చాల్లేకానీ – పెళ్ళంటే మాటలా? ఎంత shopping చేయాలీ, ఎన్ని పన్లు చేయాలి. తమ్ముడూ నీ పెళ్ళికి నాకు మూరెడు జరీ వున్న కంచిపట్టు చీర కొనాలి – తెలుసా?

నవీన్: తప్పకుండా.

(తెర)





# SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

- Accounting Services for New & Established Business
- Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
- Financial Statement Preparation & Certification
- Computer Accounting System - Installation, Training & Support
- Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available




**BHARATANATYAM**
# ADAVU

# A UNIQUE DANCE NOTATION
**First of its kind in the world**

Basic dance units of Bharatanatyam

The author, Rathna Kumar (popularly known as Rathna Papa), is a well known exponent of Kuchipudi and Bharatanatyam, a respected teacher and choreographer. She has learnt her art from two great gurus - Kalaimamani K.J. Sarasan and Kalaprapoorna Dr. Vempati Chinna Satyam.

*Most books published on this subject failed to attract the attention of the foreign students of Indian dance. This book is almost like 'Teach yourself Bharata Natyam'.*
(Dr. Pappu Venugopal Rao, Director, American Institute of Indian Studies)

*Bharata Natyam cannot be learnt from a book but only from a competent teacher, but after a student completes training, a reference book or 'remembrancer' will be found highly useful when the teacher is not at hand. I heartily commend this book to all students and teachers.*
(Dr. T.S. Parthasarathy, Fellow, Sangeet Natak Academy)

*Notation for Bharatanatyam is a long felt need and Rathna has cleverly conceived a simple method for this purpose. Even though the book and video are meant mainly for students abroad, they will be quite useful to one and all interested in dance.*
(Dr. Arudra, Scholar & Dance Critic)

Rathna Kumar - Director - "ANJALI" Center for Indian Performing Arts
8030 Oakington, Houston, Texas 77071
(Tel) 772-ARTS

Book $15 U.S
Video $45 U.S
Both $50 U.S

Over 2000 copies sold
**Order yours today**




Answers to 20 questions of the Month.................(Feb.'93)
1) Diamonds 2) Corundum 3) Emery 4) Garnet 5) Flint 6) Quartz 7) Pumice 8) Tripoli 9) Talc 10) Silicon Carbide 11) Aluminum oxide 12) Synthetic Diamond 13) Boron Carbide 14) Boron Nitride 15) Glass Beads 16) Metal Shots

*Answer to January 1993 Question of the Month*
*Q: Which city in USA has the highest number of FBI Agents?*
*A: New York! More than 1000 agents are always stationed there.*

*February 1993 Question of the Month:* *K.V. Rao*
*Q: Which is the biggest/richest Corporation in America?*
*(Answer in the next month's issue.)*

# Seedless Grapes?

## V. Vemuri, Pleasanton

Like seedless grapes? Hate biting into a bitter little seed! Did you ever wonder how to get new grapevines without seeds?

First, remember that there are many ways to reproduce. In sexual reproduction, you need a seed. We humans are produced this way. There is another trick to reproduce and many plants and animals do multiply this way. In this method, called regeneration, a small piece of tissue can regenerate into a full grown organism.

Horticulturists are familiar with this kind of reproduction. They take a cutting and plant it. Bingo, they get a new plant! seedless grapevines are propagated this way without the help of a seed. But how did the first seedless variety come into existance?

Well, this is almost like the age old chicken and egg problem. Historians tell us that the first seedless variety was grown somewhere in Central Asia many centuries ago. A farmer with a keen eye noticed that one grapevine suddenly started producing grapes without seeds. This kind of thing happens all the time and is called mutation. The farmer saw the advantage in saving and propagating this mutant and did so by "taking a cutting." The rest is history. Did I say that this kind of thing happens all the time? How come all interesting this like this happen centuries ago? As recently as two decades ago, another savvy farmer in California noticed that a vine that normally produced Emperor Grapes (with seeds) suddenly produced a seedless mutant. Now we have seedless Emperor grapes. When I say "seedless," do not take me literally. In some varieties, you may find tiny wannable seeds.

Mutation and regeneration are lot more involved than this simple explanation. For example, if you bisect a flatworm, the "head-half" grows a new tail, not a new head! This indeed is one of the mysteries of nature. Another mystery. Not all species can regenerate; only lowly creatures and some plants can.

Imagine a million dollar mutant going into a battle. Cut the head, a new head regenerates. Cut the hands, a new pair of hands pop up. Pierce the chest. Each drop of blood regenerates into a new soldier. Modern science fiction? Yes, it is science fiction, but the idea is not modern. Vaalmiki and many other ancient Indian poets did use this idea to make their battle scenes more exciting.


Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**

**KAMALA**

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**
**Free Parking on Big Daddy Parking Lot**
UPS Shipped on Mail Orders

# 5. అమెరికాలో డాక్టర్ కాకపోతే మరేమిటి?

'శ్రీనివాస్', Rockland

ఈ మధ్య జరిగిన తానా యూత్ కాన్ఫరెన్స్‌లో హైలైట్ ఏమిటంటే ' A World Beyond Doctors and Engineers' అన్న సమస్యపై యూత్ వెలిబుచ్చిన అభిప్రాయాలూ, వాగ్వివాదాలూనూ. కాలపరిమితివల్ల త్వరగా ముగించారు. అప్పుడు రోజా కే., మాధురి బి. ల వ్యాఖ్యానాలు తరువాత రజిత బి. వ్యాసం (తెలుగుజ్యోతి, జనవరి 1993) నా మెదడుకు పని కల్పించి ఈ టాపిక్‌కు ముందుగా పాతసంగతులు నెమరువేసుకుని ముందు విషయాలను చర్చిద్దాం.

పాతరోజులదారివేరు. 1955 దాకా తెలుగు కాలేజీలల్లో లెక్కలలో మార్కులు ఎక్కువగావస్తే ఎం.పి.సి తీసుకోమని, తక్కువవస్తే బి.పి.సి. తీసుకోమని చెప్పేవారు. తరువాత ఇంజనీర్లు, డాక్టర్లు 50:50గా వుండేవారు. ప్రస్తుతం ఇవన్నీ తారుమారయి, తెలుగు అమెరికన్లు ఇండియానో లేక మరో ఐలెండ్‌కు వెళ్ళి డాక్టర్లయి తిరిగివస్తున్నారు. ఈరోజుల్లో ప్రతి పేరెంటూ పిల్లలు పుట్టినదగ్గరనుంచీ, కేజీ, ఎలిమెంటరీ, జూనియర్ చదువులు, స్విమ్మింగ్, టెన్నిస్, డాన్సులు పూర్తయినప్పటినుండీ తమ పిల్లలు మెడిసిన్‌లో చేరి డాక్టర్లవ్వాలని కలలుకంటున్నారు. ఇందులో తప్పేమీ లేదు. డాక్టరు వృత్తి ఎలాంటి మనిషికైనా ఆర్థికంగా ఐశ్వర్యం, దానితో కమ్యూనిటీలో గౌరవం తెస్తున్నాయి. పైగా జాబ్ సాటిస్ఫాక్షన్, సేఫ్టీ ఉంటుంది. ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందోనన్న భయం అక్కరలేదు – రోగాలూ, అందులో క్రొత్తరోగాలూ, టెక్నిక్‌లూ వున్నంతకాలం! అదీకాక వీళ్ళు ఈ విశాల అమెరికాలో ఏ మూలలోనైనా ప్రాక్టీస్ చెయ్యవచ్చు. బోలెడు డిమాండూ. పైగా ఈ రోజుల్లో పెళ్ళికి – పిల్లలు డాక్టర్లయితే చాలు మిగతా మాకనవసరం అని ఫోన్ చేస్తున్నారు! కనుక ప్రస్తుతం తెలుగులంతా – ఒకప్పుడు we hate medicine and doctors అని ప్రవచానాలు పలికిన సైంటిస్టుల పిల్లలు కూడా మెడిసన్‌లో చేరుతున్నారు. బాగానేవుంది. కానీ ఇక్కడ నేను వ్రాయదల్చుకుంది మరి డాక్టర్లు కాని వాళ్ళ సంగతేమిటని?

మొదటిప్రశ్న – పైవన్నీ తెలిసీ చాలామంది యూత్ డాక్టరీ చదవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని? దానికి కారణాలు – డాక్టర్లకు పూర్వం ఉన్నంత పరువుప్రతిష్ఠలు, ఐశ్వర్యాభివృద్ధి, పైగా అనుభవించడానికి టైములేవు. మరొకటి – మన తెలుగు అమెరికన్ డాక్టర్లకు ఎం.డి. అయ్యేసరికి 50వేల డాలర్ల అప్పు, ఇంకా ఫెలోషిప్ ట్రైనింగ్ (3 సం) అయి, నిజమైన ఎటెండింగ్ అయ్యేసరికి 32వ పడి వచ్చి, యప్పీస్‌గా ఎంజాయ్‌చేసే ఫంక్షన్స్ అన్నీ మిస్సవ్వడం జరుగుతున్నది. ఈ రోజుల్లో జాబ్ ట్రైనింగ్ రెసిడెంట్స్‌కి – అటెండింగ్‌ల చిర్రుబుర్రులతో, చివరకు నర్సులదగ్గరనుంచి, లాబ్ టెక్‌లదాకా చులకనయిపోతారు. ఈ ఇంటర్న్ – రెసిడెంట్స్ నెలనెలా రోటేషన్స్‌తో ఏదీ క్షుణ్ణంగా నేర్చుకోలేరుగనుక మరో మూడేళ్ళు ఫెలోలుగా ఓ స్పెషల్టీలో చేరుతారు – అదీ కోరుకున్నది కాక, ఏది దొరుకుతే అది. ఈ పీరియెడ్‌లో (7 సం.లు) వీళ్ళు ఎంజాయ్ చేసేది ఒక్కటే – నిద్ర. ఏ తెలుగు ఫంక్షన్‌కు వెళ్ళాలన్నా, ఎవరింట్లో పార్టీలయినా, వీళ్ళు ముందు స్కెడ్యూల్స్ చూసుకోవాలి. ఒంటరివారయితే జీవితం ఒక మెస్ – పుస్తకాలతో, సగం తిన్న పీట్జాలతో. క్రొత్తపెళ్ళికూతురు డాక్టరుభార్యగా ఎన్నెన్నో కలలుకంటుంది పగలంతా – సినిమాలకోసం, ఫంక్షన్స్, గెట్‌టుగెదర్, షోఆఫ్‌లకోసం – కనీసం పుట్టింట్లో గొప్పలు చెప్పుకోవడానికి కూడా అవకాశం తక్కువ. రాత్రి వినేదల్లా ఆయనగారు పగలల్లా పడిన కష్టాలు, లంచ్‌కి టైము లేకపోవడం, పేషెంట్లరోగాలు, ఎవడు స్యూ చేస్తానని బెదరించాడో అని, లేకపోతే రాంగానే నిద్రపోవడం .. ఇటువంటప్పుడు సోషల్ లైఫ్ ఎక్కడుంటుంది? పాతఫ్రెండ్స్‌ను పిలవడానికి టైంలేదు. వచ్చినా స్నేహితులతోకూడా పేషెంట్స్‌తో మాట్లాడినట్లు ముభావంగా వుండి, ముళ్ళమీదకూర్చున్నట్లు వచ్చినదగ్గరనుండీ టైంచూసుకుంటూవుండడం. పిల్లలుంటే వాళ్ళను పగలు చూడ్డానికి కానీ, రాత్రి పలకరించడానికి కానీ టైం వుండదు. ఇద్దరూ పనిచేస్తుంటే ఎవరిదారి వాళ్ళది. పిల్లలకు బేబీసిట్టర్, నానీ బాగా దగ్గరవుతారు, పేరెంట్స్‌కన్నా!

ఒకసారి అటెండింగ్ అయినతరువాత – అంటే మిడిల్ ఏజ్ వచ్చేసరికి స్టూడెంట్స్‌లోన్స్ ( 50–80వేల డాలర్లు), వీళ్ళ మేన్షన్స్‌కి మార్ట్‌గేజ్ తీర్చుకోవడం తప్ప మిగతా బాధ్యతలు తక్కువ – తీరుబడి కొద్దిగా హెచ్చు, ప్రైవేట్ ప్రాక్టీషనర్స్‌అవుతే (రీసెర్చ్ గట్రా లేనివారు). ఇప్పుడు తమపిల్లలు మరోలోకంలో పెరుగుతూండడం ( మొదటినుండీ కమ్యూనికేషన్స్ తక్కువే కనుక) వల్ల తమ ఫ్రీ టైంలో తెలుగు సంఘాలకు అధినేతలుగా (టాక్స్‌బ్రేక్ డొనేషన్స్ ఇస్తారు కాబట్టి) ప్రప్రథమంగా కళా, సంస్కృతి, దేవాలయపోషకులుగా నియమింపబడుతారు. కానీ పేరుకు పదవులూ, మంచి 'మనసు'లున్నా, పనిచేయడాన్కి టైం, ముఖ్యంగా కల్చరల్, అడ్మినిస్ట్రేటివ్ బ్యాక్‌గ్రౌండ్‌లేక ఆ సంస్థ రసాభాసకు నలుగురితోబాటు పాలుపంచుకుంటారు. ఈ వయస్సులో అంటే 45 దాటాక వీళ్ళ బాట మూడుపువ్వులూ–ఆరుకాయలుగా మారుతుంది. కానీ ఒకటి మాత్రం నిజం. ఈ వయస్సులోకూడా ఒకటి, రెండు స్పెషల్టీలు మినహాయించి మిగతా అన్నింట్లో రోజూ 12 గం. పనిచెయ్యడం – పగలో, రాత్రో, తిండితిప్పలు వేళకు తినకపోవడం, ఏ పేషెంటు ఎప్పుడు పిలుస్తాడోననే భయంతో బీపర్ చూసుకోవడం – ఇవన్నీ వీళ్ళకీవయస్సులో పరిపాటి. డాక్టర్ల టైం పేషెంట్ చేతుల్లో ఉంటుంది. అందుకే వీళ్ళ వారాంతాలు, చిన్నవూళ్ళైతే పేకాటలో – కారణం కొంత టెన్షన్ తగ్గుతుంది, పేషెంట్స్‌కు, బీపర్‌కూ దగ్గర వున్నట్లుంటుంది. వెకేషన్స్‌కు వెళ్తే చిన్నవూళ్ళవాళ్ళు లాస్‌వేగాస్, ఇండియా – పెద్దవూళ్ళవాళ్ళు కాన్ఫరెన్స్‌కు పెద్దలుగా ఆంధ్రప్రదేశ్ వెళ్ళి కొంత మనశ్శాంతి పొందుతారు. ఇవన్నీ ఇండియాలో ఎం.బిలు చేసివచ్చిన మనకాలపు ఎం.డిలకు చాలా ఇంప్రెసివ్‌గా, హోదానిచ్చేవిగా ఉంటాయి. వాళ్ళరోజుల్లో డాక్టర్లుగొప్పకాదు, – సైంటిస్టులూ, ఇంజనీర్లూనూ. ఇక్కడకు వచ్చినతరువాత ఒక్కసారి డబ్బు, దాంతో దానధర్మాలు, ముఖ్యంగా తెలుగునాడులో తమకాలేజీ విరాళాన్నిబట్టి ఘనంగా సన్మానించడాలు, ఈ బిపిసి విద్యార్థికి గర్వకారణమై మిగతా తమ పిల్లలు మెడిసన్ చదవనంటే చిన్నగా చూడ్డం నేర్చుకుంటారు.

మరి ఇన్ని పాజిటివ్స్‌తో కూడుకున్న వైద్యవృత్తికి ఈ రెండవ జెనరేషన్ తెలుగు అమెరికన్స్ ఎందుకు వెనుదీస్తున్నారు? వాళ్ళు చెప్పేకారణాలు ముఖ్యంగా మూడు!

మొదటిది: మాకు ఇంటరెస్టులేదు. మెడిసన్‌వాసనే నాకు గిట్టదు. మన వెజిటేరియానిజమ్, హిందూమతసంప్రదాయాలకు విరుద్ధం, వ్యతిరేకం – ఈ చంపడాలు, ఎనాటమీ, పేథాలజీలు. పైగా స్టూడెంట్స్‌లోన్స్‌తో జీవితాంతం గడపడం నాకుకాదు అంటారు కొందరు. మా పేరెంట్స్‌కు కోపం వస్తుందనే భయంతో, మాటకాదనలేక ఒప్పుకున్నాం అంటారు కొందరు. మా యప్పీ జీవితం అంతా 12 సంవత్సరాలు పుస్తకాలతోనూ, రాత్రింబవళ్ళు హాస్పిటల్స్‌లోనూ గడపడం మా జీన్స్‌లో లేదంటారు.

రెండవది: అందరూ డాక్టర్లయి కూర్చుంటే మిగతా పనులెవరుచేస్తారు? ఇంజనీర్లుగా 23 సంవత్సరాల వయస్సునుండీ ల40వేలతో మొదలుపెట్టి 45వ పడినాటికి ల100వేలు సంపాదించగలం. లాయర్‌గా మరికొంత. MBAగా కూడా! అదీగాక మా వ్యాపారాలు పెట్టుకుని మా బ్రతుకుతీర్లు మేమే సరిదిద్దుకోగలం. 50వ పడి వచ్చినదగ్గరనుండీ.

మూడవది: రజిత వ్రాసినట్లు మా జీవితాలు, మా అభిరుచులను బట్టి ఓ సోషల్‌వర్కర్, పైలట్, టీచర్, డాన్సర్, సైంటిస్టు, అక్కౌం–

టెంట్‌గా – నిర్ణయించుకునే అవకాశం ఈ అమెరికాలో ప్రతివ్యక్తికీ వుంది. మీరు ఇంతకాలం చేసిన సహాయానికి చాలాసంతోషం. కానీ, మా ముందుబాటలను మమ్మల్నే తీర్చిదిద్దుకోనీండి. మీలా అన్ని సంవత్సరాలు పాట్లుపడనవసరంలేదు. పైగా మాకు డబ్బే ప్రధానంకాదు. ఆ డబ్బును అనుభవించేందుకు టైం, మన నిర్ణయాలు మనం చేసుకునే జాబ్ మాకవసరం అని అంటారు.

ఇప్పుడే 60వ పడిలో పడుతున్న మన పెద్దల సలహాలు, బాధ్యతలు ఏమిటి?

1. ప్రస్తుతం వున్న వృత్తుల్లోకల్లా వైద్యవృత్తి మంచిది. కనుక, పిల్లలకు మెడిసెన్ మీద వ్యామోహం ఉంటే అప్పులయినా చేసి చదివించండి. వాళ్ళు మీ మేలు మరచిపోలేరు. డాక్టరుగా వాళ్ళు ఎదుర్కొనే ఆటంకాలు, మంచిచెడ్డలను గురించి కూడా చెప్పడం మనవిధి.
2. ఒకవేళ వాళ్ళ అభిరుచులు వేరేచోటవుంటే నిస్పృహచెంది నిరుత్సాహపడిపోకండి. వాళ్ళ అభిరుచులతో వాళ్ళే పైకివస్తే – డబ్బుతోపాటు మనశ్శాంతి, సమాజంలో ఓ స్థానం చూసుకున్నవాళ్ళవుతారు. సైంటిస్టుల, ఆర్టిస్టుల జీతాలు తక్కువైనా వాళ్ళకున్న ఖ్యాతి, జాబ్‌సాటిస్ఫాక్షన్ మిగతావాళ్ళకు రావడం కష్టం. వీళ్ళు ఒరిజినల్ రీసెర్చ్‌తో కనిపెట్టకపోతే మందులూ, మెషీన్లూ, కళలూ అవీ ఉండేవికావు. ఒకటి మాత్రం గుర్తుంచుకోండి. వాళ్ళు ఎకనామిక్స్ మేజర్స్ అవుతామంటే వెక్కిరించి వేళాకోళాలుచేసి వెర్రి ప్రశ్నలు వెయ్యకండి. పసిడి హృదయాలు దెబ్బతిని మీమీద అసహ్యత ఏర్పడి రిలేషన్స్ పర్మనెంట్‌గా దెబ్బతినే అవకాశాలు కల్పించినవారవుతారు. అలాగని నిజనిజాలు మాత్రం చెప్పడం మరచిపోకండి. 1993 లో Entry level salaries డాక్టరు (30 సం.లు), లాయర్‌గా (27 సం.లు) డా. 4961 నెలకు గణిస్తే, ఇంజనీర్ 2953 (22 సం.లు), సైన్స్‌మేజర్ 2000, సోషల్‌సైన్స్ 1841, ఆర్ట్స్,హ్యూమానిటీస్ 1592, హైస్కూల్ (17 సం.లు) 1077 గణిస్తున్నారు. ఇవన్నీ తెల్సుకుని ఏదో ఓ ప్రొఫెషన్ నిర్ణయించుకుని మీ శక్తికి తగ్గట్టు సహాయం చేయ్యండి.
3. మనకు డబ్బే ప్రధానమేమోకానీ, కాలపరిస్థితులనుబట్టి మన పిల్లలకు అన్నీ ప్రధానాలే. వాళ్ళ దృక్పథాలు వేరు. వాళ్ళందరివీ రెండు సమానభాగస్తుల జీవితాలు. బాధ్యతలు సమానంగా పంచుకునే జీవితాలు. మనలాగ ఈ సోషల్‌బేరియర్ అంటే డాక్టర్ ఫోబియా వాళ్ళకూ, వాళ్ళ పిల్లలకూ ఉండదు. కారణం వాళ్ళ వాతావరణం వేరు. వాళ్ళు better communicators. ముమ్ముందు business MBAలు, ఇంజనీర్లూ, అక్కౌంటెంట్స్, లాయర్లు, డాక్టరుకన్నా తక్కువశ్రమతో ఎక్కువ గణించేరోజులూ – సోషల్‌వర్కర్స్, ఎకనామిక్స్ మేజర్లఖ్యాతి, సైంటిస్టుల విలువ – జీన్స్ రీసెర్చితో – ప్రెసిడెంట్ క్లింటన్ రాకతో పెరిగే సూచనలు ఎక్కువవుతున్నాయి.

కనుక పైనుదహరించిన మన బాధ్యతలను వాళ్ళకు తెలియజేసి, మనం పిల్లలు ఏం చేయదలచుకుంటే అలాగే చేయనిచ్చి వాళ్ళకు దీవెనలనిచ్చి ప్రోత్సహించడం మనవిధి, కర్తవ్యం. Please don't demand or order, but communicate with them. ఇలా వున్నవిషయాలు నాలుగూ వ్రాసి, కొందరి మనస్సులు నొప్పించివుండవచ్చు. క్షమించండి. నా అలవాటును మార్చుకోలేను. నిజం నిష్ఠూరమేకదా....******

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)


## INVESTMENT SERVICES

# DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# నిర్ణయం

పలాని సోమరాజు, బి.ఇ., Sriharikota, AP

షుమారు పదేళ్ళయిందనుకుంటాను, క్రితంసారి మావూరొచ్చి, మళ్ళీ ఇన్నాళ్ళకి రావడమయింది.

మావారు కాలిఫోర్నియాస్టేట్ లో వున్న "జెట్ ప్రొపల్షన్ లేబరేటరీస్"లో సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. నేనుకూడా "యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా" లో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాను.

గత మూడేళ్ళనుండీ ఇండియాకు రావాలనుకుంటూనే ఏవేవో కారణాలచేత రాలేకపోతున్నాము. తీరా మేమూ, మాపిల్లలు అంతా కలిసిరావాలని ప్రయాణంపెట్టుకునేసరికి మావారికేదో అర్జంటు పనితగిలింది ఆఫీసులో. అంచేత వారు ఆగిపోవాల్సివచ్చింది.

మావారి ప్రయాణం ఆగిపోయేసరికి అమ్మాయి స్వీటీ, అబ్బాయి వినయ్ కూడా రావటం మానేశారు. ఇక నాకు తప్పలేదు. మామూలు పరిస్థితుల్లో అయితే నేనూ ప్రయాణం మానుకునేదాన్ని. కాని ఇప్పుడలా చెయ్యడానికిలేదు. ఓ విధంగా మా స్వీటీయే దానిక్కారణం.

స్వీటీ చిన్నప్పట్నించీ అమెరికాలోనే పెరిగింది. దానికి అక్కడి అలవాట్లు స్నేహాలు బాగా వంట పట్టాయి. చిన్నదయితే వాటివల్ల మాకు బాధనిపించేది కాదు. కాని స్వీటీ ఇప్పుడు చిన్నపిల్ల కాదు. పైపెచ్చు ఇప్పుడు దానికో బోయ్‌ఫ్రెండ్ కూడా వున్నాడని తెలిసేసరికి మాకు కొంచెం కంగారెక్కువయింది.

స్వీటీని మొదట్నుంచీ మా మేనల్లుడు భాస్కర్‌కిచ్చి పెళ్ళిచేద్దామనుకొనేవాళ్ళం. వాడిప్పుడు "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్", బెంగుళూరులో డాక్టరేట్ చేస్తున్నాడు. పూర్తయింతర్వాత పెళ్ళివిషయాలు మాట్లాడుకోవచ్చులే అని వూరుకున్నాం. కాని ఇప్పుడంత వరకూ ఆగే వ్యవధి లేదు. స్వీటీ తప్పటడుగువేస్తుందని కాదు. దానికామాత్రం ఆత్మనిగ్రహం, మన సాంప్రదాయాలపై అవగాహన ఉందని నాకుతెలుసు. వచ్చిన భయమల్లా, స్వీటీకి దాని అమెరికన్ బోయ్‌ఫ్రెండ్‌కీ గల స్నేహం ఎక్కడ పెళ్ళికి దారితీస్తుందోనని. అదే ఏ భారతీయుడైనా అయ్యుంటే ఇంత తొందర పడాల్సి వచ్చేది కాదు.

నేనొస్తున్నట్టుగా మా అన్నయ్యకు కేబుల్ ఇచ్చాను. దానిప్రకారం నా అన్నయ్య మద్రాసు ఎయిర్‌పోర్టులో నన్ను రిసీవ్‌చేసుకున్నాడు. రాజమండ్రివరకు ట్రెయిన్‌లో వచ్చాము. అక్కణ్ణించి మావూరు టాక్సీలోవచ్చాం. పూర్వం అయితే టాక్సీ ఊర్లోకంటా వచ్చేది కాదు. కాలవ అడ్డు. కాలవ దాటేందుకు ఓ దోనెవుండేది. ఇప్పుడు దోనెలేదుగాని, ఓ వంతెన కట్టారు. కాలవలో పూర్వం ఉండేటంత నీరులేదిప్పుడు.

ఇంటికి రాగానే మా అమ్మ నన్ను కావలించుకుని, చంటిపిల్లని ముద్దెట్టుకుంటామే అలా ముద్దెట్టుకుంది. ఆ రోజంతా నన్ను చూడ్డానికి వాళ్ళువీళ్ళు రావడంతో హడావుడిగా సరదాగా గడిచి పోయింది.

* * * * * * * * * * * *

మర్నాడు ఉదయం స్నానం చేసి రెడీ అయ్యేసరికి పదయింది. బడలికగా వున్నా మా వూర్లోవున్నానన్న ఆలోచన నాకు హుషారు తెచ్చిపెట్టింది.

మా యింటికెదురుగా ఎప్పుడో వందేళ్ళకి పూర్వం కట్టిన మేడవుంది. అదిప్పుడు బాగా పాత బడిపోయింది. ఆయింట్లో సత్యవతీదేవని ఓ మామ్మగారుండేవారు. నా చిన్నప్పుడు ఎక్కువసేపు వాళ్ళింట్లోనే గడిపేదాన్ని. ఓసారి మామ్మగారిని చూద్దామనిపించింది. అదే విషయం అమ్మతో చెప్పాను. "ఇంకెక్కడి మామ్మగారే తల్లీ! నాలుగేళ్ళయిందనుకుంటాను ఈ వూరు విడిచిపెట్టి. హైదరాబాదులో వుంటున్న వాళ్ళబ్బాయి దగ్గరికెళ్ళింది. వెళ్ళిన ఆరునెల్లకి కాలంచేసిందని విన్నాను." అనిచెప్పింది అమ్మ. ఈమాట వినగానే నాకళ్ళు చెమ్మగిల్లాయి. ఈ విషయం నాకెవరూ ఉత్తరంద్వారా అన్నా తెలియబర్చలేదు. నాలో హుషారుపోయి స్తబ్దత చోటు చేసుకుంది. చిన్నప్పటి జ్ఞాపకాలు ఒక్కొక్కటే నాలో మెదిలాయి.

* * * * * * * * * * * *

నేను బి.ఏ. ఫైనలియర్ పరీక్షలు వ్రాసాక హాస్టలు విడిచిపెట్టి మావూరొచ్చేశాను. చదువు పూర్తయిందని మానాన్న నాకోసం పెళ్ళిసంబంధాలు చూడ్డంమొదలెట్టారు. కాని అప్పటికే నేను కాలేజీ లెక్చరరుగా పనిచేస్తున్న ఓ అబ్బాయిని ప్రేమించాను. ఈ విషయం ఎలా చెప్పాలో అర్థం కాలేదు. అందులోను అతనికులం మాకులం ఒకటికాదు. సత్యవతీ దేవికి ఈ విషయం చెప్పి సలహా అడిగాను.

"మన కోరిక సరైనదని మనకనిపించినప్పుడు దాన్ని వ్యక్తంచెయ్యడానికి భయపడనవసరం లేదమ్మా. సమయం వచ్చినప్పుడే జాగ్రత్త పడకపోతే పరిస్థితులు చెయ్యి జారిపోతాయి." ఒక నిట్టూర్పువిడిచి మళ్ళీ చెప్పడం మొదలెట్టిందామె.

"ఇప్పుడు సాంఘికపరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. మాకాలంలో అవి ఎంత నిక్కష్టంగా ఉండేవో నీకు తెలీదు. వాటికి ఎదురుతిరగటమంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకోవడమేనన్నమాట. అలాగని మన వ్యక్తిత్వం మంటగలుస్తున్నప్పుడు మన ఆశలు బూడిదవుతున్నప్పుడు ఎదురీదక తప్పదు. అంతా ఎందుకు? నా జీవితంలో జరిగిన ముఖ్యమైన సంఘటన ఒకటి చెప్తాను విను. నీకే తెలుస్తుంది." సత్యవతీదేవి ముఖంలో గత స్మృతులు తాలూకు నీడలు ప్రతిబింబించాయి. ఆమె చెప్పుకుపోతున్నది.

* * * * * * * * * * * *

సత్యవతీ దేవి గారి నాన్నగారు గొప్ప మోతుబరులు. ఆయనే వాళ్ళ ఊరికి పెత్తందారు, వాళ్ళ కులానికి పెద్దకూడా. ఆయన పేరు వేణుగోపాలయ్య. కేవలం నగలు భద్రపరిచేందుకు వాళ్ళకి ఓ పెద్ద భోషాణంవుందంటే వారి ఆస్థిపాస్తుల్ని మనం అంచనావేసుకోవచ్చు. అప్పట్లో ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లో గుర్రపుస్వారి చెయ్యగలిగింది ఆయనొక్కడేనేమో!

సత్యవతీ దేవి చిన్నప్పట్నించీ అల్లారుముద్దుగా పెరిగింది. పెళ్ళీడురాగానే ఆమెకు ఓ సంబంధం ఖాయంచేశారు. పెళ్ళికొడుకు వాళ్ళకు దూరపుబంధువే! ఒకటి రెండుసార్లు అతను వాళ్ళింటికి చుట్టపుచూపుగా రావడం, ఆమెకి అతనిమీద ఓ మంచి అభిప్రాయం ఏర్పడ్డం జరిగింది. తనకు కాబోయేభర్త తనకు నచ్చినవాడేకావడంతో సత్యవతీదేవి మనస్సు సంతోషంతో పరవళ్ళుతొక్కింది.

పెళ్ళి ఓ నెలవుందనగా పెళ్ళిపనులు చాలాపెద్దయెత్తున ప్రారంభించారు. చివరికి పెళ్ళిరోజు దగ్గరపడింది. పెద్దపెద్ద పందిళ్ళువేశారు. ఇల్లంతా ఇంద్రభవనంలా అలంకరించారు. పెళ్ళి రేపనగా మగపెళ్ళివారు షుమారు యాభై బళ్ళుకట్టించుకొని అతిఘనంగా తరలివచ్చారు.

ఎద్దుల మెడల్లో వేళ్ళాడదీయబడ్డ పటకాల మువ్వలసంగీతం, బండి నడిపేవాళ్ళు రంగు రంగు కొరడాకుచ్చుల నాట్యాలు, బళ్ళుదిగుతున్న ముత్తయిదువుల నగలమిరిమెట్లు ఆ వూరికి కొత్త అందాల్ని తెచ్చాయి.

మగ పెళ్ళి వారికి ఓ పెద్ద బంగళా విడిదిచ్చారు. పెళ్ళిరోజు ఆవూరు వాళ్ళందరికి భోజనం బొట్లు సత్యవతీదేవిగారింట్లోనే!

పండిన బంగినిపల్లిమామిడిలాంటి శరీరచ్ఛాయ, అందమైన రూపురేఖలుగల సత్యవతీదేవిని ఆపరలక్ష్మి దేవిలా ముస్తాబుచేశారు. దానికితగ్గట్టుగా ఆమెముఖంలో ప్రతిబింబిస్తున్న పెళ్ళికళ ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేసింది. సత్యవతీదేవి స్నేహితురాళ్ళు పెళ్ళికొడుకు అందాన్ని, హుందాతనాన్ని ఆమెచెవిలో వర్ణించిచెప్పి ముసిముసినవ్వులు జోడించి ఆట పట్టించారు.

ఇక వచ్చినచుట్టాల హడావుడి అంతా ఇంతా కాదు. కొంతమంది వరసైనవాళ్ళు పిచికారీలతో వసంతాలుకూడా జల్లుకున్నారు. సాయంకాలం పానకాలు అవీ అయింతర్వాత పెళ్ళికొడుకుని ప్రత్యేకంగా అలంకరించబడ్డ ముత్యాలపల్లకీలో అతివైభవంగా ఊరేగించారు. కొంతమంది ముత్తయిదువులు మేనాల్లో ఆసీనులై ఆ ఊరేగింపులో పాల్గొన్నారు. బాండుమేళాలు, బోగం మేళాలు, కోయడాన్సులు, సాధకాలు, కోలాటాలు, గారడీ ఆటలు ఆ ఊరేగింపుకి నిండుదనాన్ని చేకూ-

ర్చాయి. మందుగుండుసామాన్ల ప్రేలుడుశబ్దాలు తగినంత ఆట్టహాసాన్ని తెచ్చి పెట్టాయి.

పై వూళ్ళనించి వచ్చినవాళ్ళేకాక దాదాపు ఆ ఊరంతా ఊరేగింపులో పాల్గొన్నారు. షుమారు వందకిపైగా పెట్రొమాక్సులైట్లు కాళ్ళొచ్చిన దీపస్తంభాల్లా ఆ ఊరేగింపుతో కదుల్తున్నాయి. మర్నాడు తెల్లవారుఝామున ముహూర్తం. ఊరేగింపయ్యాక అందరూ కళ్యాణ మంటపం మంటపం దగ్గరకు చేరుకున్నారు. పెళ్ళితతంగం శాస్త్రోక్తంగా సాగిపోతున్నది. ముహూర్తసమయం దగ్గర పడింది. పురోహితుడు బెల్లం జీలకర్ర సిద్ధంచేస్తున్నాడు.

సరిగ్గా వేణుగోపాలయ్యకు మగపెళ్ళివారితోబాటు కూర్చొని ఉన్న ఒకవ్యక్తి కనిపించాడు. అతని పేరు జగన్నాధం. కొన్నాళ్ళక్రితం అతను వాళ్ళకులం నుండి ఏదోకారణంవల్ల వెలివేయబడ్డాడు. జగన్నాధం మగపెళ్ళివారికి ఓవిధంగా కావలసినవాడని వేణుగోపాలయ్యకు తెలుసు. అందుకనే ముందుగానే పెళ్ళికొడుకు తండ్రి రాఘవయ్యకు ఖచ్చితంగా చెప్పేశాడు. జగన్నాధాన్నిమాత్రం తనకూతురుపెళ్ళికి తీసుకురావద్దని.

ఇప్పుడు మగ పెళ్ళివారితోబాటు జగన్నాధాన్ని చూడగానే ఆయన కోపం తారాస్థాయికి చేరుకుంది. జగన్నాధం అక్కడ ఉన్నందుకుగాదు ఆయనకి కోపంవచ్చింది. తనుముందుగా జగన్నాధం విషయములో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రాఘవయ్య ఉల్లంఘించినందుకు.

"రాఘవయ్యా!" ఒక్కసారిగా అరిచాడు వేణుగోపాలయ్య. రాఘవయ్యకూడా వేణుగోపాలయ్యంత ఆస్థిపరుడు కాకపోయినా బాగావున్నవాడే.

వేణుగోపాలయ్య కేకవిని పెళ్ళిపందిట్లోని వారందరూ ఆశ్చర్యపోయారు. రాఘవయ్యకి విషయం అర్ధమయింది.

పెళ్ళితతంగం ఆగిపోయింది.

రాఘవయ్య లేచి నిలబడ్డాడు.

వేణుగోపాలయ్య రాఘవయ్య దగ్గరకొచ్చి "జగన్నాధాన్ని ఈపెళ్ళికి ఎందుకు తీసుకొచ్చావ్?" గద్దించి అడిగాడు.

"ఎందుకు తీసుకురాకూడదు?"

"అతను కులంనించి వెలివేయబడ్డాడు. పైపెచ్చు అతన్ని ఈ పెళ్ళికి తీసుకురావొద్దని నీకు ముందే చెప్పాను."

"నువ్వొద్దంటేమాత్రం నేనుమానేస్తానా? నా యిష్టం వచ్చినవాళ్ళని తీసుకు తెచ్చుకుంటాను. నువ్వెవరవు దాన్ని ప్రశ్నించడానికి?"

"అలాగని ముందుగా నాతో ఎందుకు చెప్పలేదు?"

"అప్పట్లో నేను దానిగురించి అంతగా పట్టించుకోలేదు."

పెద్దగా కేకలేసుకున్నారు వేణుగోపాలయ్యా రాఘవయ్యాను.

"అయితే ఈ పెళ్ళి జరగదు." అన్నాడు వేణుగోపాలయ్య.

"మేమేనా అంత గతిలేనివాళ్ళం. మాకంతకంటే అక్కర్లేదు మీ వియ్యరికం" అన్నాడు రాఘవయ్య ఉద్వేగంతో.

పందిట్లో కలకలం బయలుదేరింది. మధ్యవర్తుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. రాఘవయ్య విసురుగా పెళ్ళికొడుకు చెయ్యిపట్టుకుని పెళ్ళిపీటల మీదనుండి బయటకు లాక్కొచ్చాడు. వేణుగోపాలయ్య రాఘవయ్యల మధ్య మాటకు మాట పెరిగింది.

"ఇక్కడ మీరింక ఒక్కక్షణంకూడా ఉండడానికి వీల్లేదు" అన్నాడు వేణుగోపాలయ్య.

"ఇక్కడ ఉండవలసినఖర్మ మాకేంపట్టలేదు. పదండిరా! పదండి!" అని తన తరపున వచ్చిన వాళ్ళందర్ని బయల్దేరదీశాడు రాఘవయ్య.

వధూవరులిద్దరికి ఇదో పెద్దప్రళయంలా అనిపించింది. మగపెళ్ళివారు పందిరిదాటి వెళ్ళారు. ఈ ఘోరాన్ని ఆపుచేయమని పెళ్ళికూతురితల్లి వేణుగోపాలయ్యని కాళ్ళావేళ్ళాపడి బ్రతిమాలింది. కానీ ఏమి లాభంలేకపోయింది. తనవాళ్ళందరూ ముందుకు సాగిపోతున్నా పెళ్ళికొడుక్కి మాత్రం కాళ్ళాట్టం లేదు. వెనక్కి తిరిగి పెళ్ళికూతురువైపు చూశాడు. ఆమెకూడా చూసింది అతన్ని. ఇద్దరి చూపులుకలిశాయి. ఆ చూపుల్లో విరహవేదనేగాని విభేదాలులేవు. తండ్రి తొందర పెట్టడంతో తప్పేదిలేక ముందుకునడిచాడు పెళ్ళికొడుకు.

సత్యవతీ దేవికి ఏదో పిచ్చి ధైర్యం వచ్చింది.

"ఆగండి!" హృదయంలో ఏర్పడ్డ ఉప్పెనకారణంగా ఆమె గొంతులోంచి ఉప్పొంగిన మాటది. పెళ్ళికొడుకు వెనక్కితిరిగాడు. వెళ్తున్నవాళ్ళందరూ ఆగిపోయారు.

"నేనూవస్తున్నాను మీకూడా" ధైర్యంగా నిబ్బరంగా ముందుకు నడుచింది.

"సత్యవతీ!" గద్దించాడు వేణుగోపాలయ్య.

అయినా సత్యవతి ఆగలేదు.

ఊహించని ఈ సంఘటన తో వేణుగోపాలయ్య కోపానికి హద్దులేకుండా పోయినది.

"తండ్రినైన నామాటని ఖాతరుచెయ్యకుండా వెళ్ళిపోతున్నావు. నేనసలే పట్టుదల మనిషిని. మర్యాదగా వెనక్కితిరిగిరా. లేకపోతే నీతో ఇదే నాకడసారి మాట!" వేణుగోపాలయ్య వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

సత్యవతీదేవి కళ్ళలో నీళ్ళుతిరిగాయి. ఒక్కక్షణం ఆగింది. ఆలోచించింది.

"నీ పట్టుదలకోసం ఒక అర్ధంపర్ధంలేని కారణాన్ని కొండంతలుగా చేసి నాజీవితంతో ఆడుకుంటున్నావు. నా వ్యక్తిత్వం చిన్నాభిన్నమైనా నీ మూర్ఖపు పంతాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్నావు. బహుశా 'పెద్దమోతుబరిని, కులపెద్దని' అన్న దర్పం నీతో అలా చేయించి ఉంటుంది. కాని అది నావ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తే దానికి నేను తలొంచను."

వెళ్ళిపోవడానికే నిశ్చయించుకుంది.

సత్యవతీదేవి ఇంక ఒక్కక్షణంకూడా ఆలస్యంచేయలేదు. గంభీరంగా ముందుకు నడిచింది. పెళ్ళికొడుకు సత్యవతీదేవికి ఎదురొచ్చి ఆమెకు తనచేతిని అందించాడు. రాఘవయ్య దీనికి అడ్డు చెప్పలేదు. పైపెచ్చు విజయగర్వంకూడా ప్రదర్శించాడు. ఎందుకంటే ఈ సంఘటన వల్ల వేణుగోపాలయ్య భంగ పడ్డాడు. అంటే తను నెగ్గినట్టేగా!

సత్యవతీదేవి వాళ్ళమ్మ కళ్ళలోకిచూసింది. ఆకళ్ళు వర్షిస్తున్నాయి. ఆ కన్నీటిలో కొన్ని ఆనందభాష్పాలు కూడా లేకపోలేదు!

బళ్ళు సాగిపోయాయి. సత్యవతీ ఆనందరావుల పెళ్ళి గుళ్ళో జరిగిపోయింది. అంతే! మళ్ళీ ఏనాడూ సత్యవతీ దేవి పుట్టింటి ముఖంచూసి ఎరగదు. వాళ్ళ నాన్న ఎప్పుడూ తనని పిలవలేదు. వాళ్ళమ్మకు కడుపు తీపివున్నా అశక్తురాలయింది.

ఇంతవరకూ చెప్పి దీర్ఘమైన నిటిటూర్పు విడిచింది సత్యవతీ దేవి, తన చెమ్మగిల్లిన కళ్ళని శూన్యంలో దాచేస్తూ.

* * * * * * * * * * * *

సత్యవతీదేవి నూరి పోసిన ధైర్యం నాలో కొండంత ఆత్మవిశ్వాసాన్ని కలుగచేసింది. నా జీవిత భాగస్వామి ఎన్నికవిషయంలో నేను తీసుకున్ననిర్ణయాన్ని మానాన్నతో నిర్భయంగా చెప్పాను. కులంవేరని ముందు వెనకాడినా, తర్వాత నా మొండిపట్టువల్ల అబ్బాయి అన్నివిధాల తగినవాడు కావడంవల్ల మా పెళ్ళికి నాన్న వప్పుకున్నారు. మా పెళ్ళయిపోయింది.

పర్యవసానంగా ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. కాని వాటి వివరాలు ఇప్పుడు నా మనసులో చొరబడటం లేదు. తర్వాత కొన్నాళ్ళకి మావారికి యూనివర్శిటీ ఆఫ్ కేలిఫోర్నియాలో స్కాలర్‌షిప్ రావడం మేమిద్దరం అమెరికా వెళ్ళిపోవడంజరిగాయి.

ఆలోచిస్తే నాకే ఆశ్చర్యం వేస్తున్నది. కాలం ఎంత మార్పుతెచ్చింది! గతంలోంచి నా ఆలోచనల్ని వర్తమానం వైపు మళ్ళించాను.

స్వీటీ ఒక్క క్షణం నాలో మెదిలింది! నా ఆలోచనలు నాకే ఎదురు తిరుగుతున్నట్లనిపించాయి. అమ్మ పిలులు విని ఆలోచనల్లోంచి బయటపడ్డాను.

* * * * * * * * * * * *

ఆరోజు సాయంకాలం మా అన్నయ్య చూచాయగా స్వీటీ పెళ్ళివిషయం కదిపాడు.

"ఇప్పుడప్పుడే దానిపెళ్ళికి తొందరేమొచ్చిందిరా? ఇంకా చదువుపూర్తవలేదుగా!" అని నవ్వేసి ఊరుకున్నాను.

పాపం! మా అన్నయ్యకు తెలియదు, నేనీ విషయంలో కొద్దిక్షణాలక్రితమే ఓ నిర్ణయానికొచ్చానని..............***




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

**MATRIMONIALS..FEBRUARY 1993**

**F92124903:** Sister seeks alliance from Andhra Brahmin boys,US/India for sister, 28 yrs. M.Com., ICWAI in India. Pl.Cl.(908) 422-9136 or w.t. Lakshmi Mallela,322 Willowbrook Dr. No. Brunswick, NJ 08902.

**F92125003:** By parents for their daughter, aged 25, 5-5½", slim & beautiful, doing Ph.D. in microbiology in the US. Telugu Doctors and engineers US/India w.r.t following address.

**F93025101:** Telugu Brahmin parents orginally from Hyd. living in US for 20 yrs seek US raised and educated prof. match for their medico daughter, 26, 5'4", Fair & good looking, Kasyapasa Gotram, Niyogi, Caste no bar. Pl.w.r.t. the following addres.

**M93013102:** Brahmin Medical Graduate 26 yrs, 5'4" invites alliance from a Graduate Brahmin Girl 20 - 25 yrs. US Citizen, Contact: 510-486-1227.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552






and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

FCNR Accounts
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

NRE Accounts
1. Interest rate up to p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
Bank of Baroda
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# సమాధి

శేషు అప్పారావు, Toronto, Canada

ఆ సూట్‌కేస్ సర్దడం అన్నిపనుల్లోకీ కష్టం అయింది సుజాతకు. ఎన్నో రోజులుగా సర్దడం వాయిదా వేస్తున్నా ఇక తప్పలేదు. పెళ్ళినాటి వస్తువులన్నీ ఆ పెట్టెలో పదిలంగా ఉన్నాయి. ఒక వైపు సరికొత్తగా మెరుస్తున్న పట్టుచీరల దొంతర. కొన్ని ప్రాణస్నేహితులు తమకిద్దరికీ ఇచ్చిన చిన్నచిన్న విలువ కట్టలేని కానుకలు. గౌరీ పూజకని అమ్మ కొత్తగా చేయించిన వెండి కుందెల జత మిలమిలా మెరుస్తోంది. మధూ సుజాతల మధుపర్కాలు...మధు వేసుకున్న జంధ్యం, మధుపర్కం బట్టలను చేతుల్లోకి తీసుకుంది సుజాత. గోధుమరంగు నేతచీరకు వెండి అంచు, ఎంతో అందంగా వుంది. అది తనూ మధూ స్పెషల్‌గా వెళ్ళి సెలెక్ట్ చేసుకుని కొన్న చీర! ఆ చీరమడతల్లోంచి జారిపడింది ఒక మడత పెట్టి వున్న కాయితం.

ఆ కాగితం ఒకప్పుడు తనకు అత్యంతప్రియమైనది. ఆ కాగితం మడతలు విప్పిచూసింది. ఆమెచేతులు కొద్దిగా కంపించాయి. ఆమెకళ్ళల్లో ఒక కన్నీటితెర వచ్చివాలింది.

'నీ కురుల్లో మల్లెల సిరులనీ
నీ బుగ్గల్లో కెంపులనీ
నీ కళ్ళల్లో తళుకులనీ
నీ వయ్యారపు ఒంపులనీ
నా సొంతం చేసేదెప్పుడు?'
— మధు

చదువుకునేరోజుల్లో ఎంత చిలిపిగా, రొమాంటిక్‌గా వుండేవాడు మధు. సుజాత హృదయం బాధతో విలవిల్లాడింది. సూట్‌కేస్‌లో వెనుకపాకెట్‌లో వున్న ఫొటోని చేతుల్లోకి తీసుకుంది. తనూ, మధూ తలంబ్రాలు పోసుకుంటున్న ఘట్టం. మధుపోసిన తలంబ్రాలు ఒక పల్చటితెరలా తనముఖం చుట్టూవున్నాయి. ఇద్దరూ ఒకళ్ళకళ్ళల్లోకి మరొకరు చూసుకుంటున్నారు. మొత్తం అన్నీ పెళ్ళిఫొటోల్లోకి ఆ ఫొటో ఎంతోనచ్చింది.

చాలారోజులవరకూ ఆ ఫొటో తన డ్రెస్సర్‌పైనే వుండేది. మధు ఈ మధ్యకాలంలో ధ్వంసం చేయగా మిగిలిన వస్తువుల్లో అదొకటి. జ్ఞాపకాల భారంతో ఆమెగుండె బరువైంది. విరక్తితో కూడిన ఒక చిరునవ్వు ఆమె పెదాలమీద విరిసింది.

మధూ, తనూ ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. కోటి ఆశలతో జీవితాన్ని నందనవనం చేసుకోవాలని అనుకున్నారు. కానీ పరిస్థితులు తారుమారయ్యాయి. పెట్టెని సర్దడంమానేసి క్లోజెట్‌లో చీరలుసర్దడానికి వెళ్ళింది సుజాత.

* * * * * * * * * * *

ఆ చీరల్లో చాలామటుకు మధుకొన్నవేను! వనకన్యలా వుంటావంటూ ఆకుపచ్చని చీర కొనేవాడు. శాంతిదూతవూ, పాలవెన్నెలవీ అంటూ తెల్లనిచీర కొనేవాడు. ఎప్పుడు మంచి చీర కట్టుకుని అందంగా తయారైనా "నువ్వు మహారాణివి", " నేను మహారాజుని" అనేవాడుమధు.

అతనిమనస్సునీ, ప్రేమనీ తను శంకించలేదు. కానీ...ఆ మనిషిలోని ద్వంద్వప్రకృతి తను సహించలేకపోయింది. తనూ, మధూ కెనడారాకుండా ఇండియాలోనే వుండిపోతే బాగుండేదేమో! పరిస్థితులు ఇంత విషమించివుండేవికాదేమో! ఎవరుమటుకు ఏమనిచెప్పగలరు? నుదుటి వ్రాత ఇలాగుంటే, ఇండియాలో వుంటేమటుకు ఇలాంటి పరిస్థితి సంభవించకుండా వుందా?

మధూ తాగనప్పుడు తనలోతనే కుమిలిపోయేవాడు. తాగినప్పుడు చీరలుచించీ, భార్యను కొట్టీ, నానాగోలచేసేవాడు. ఎన్నివిధాల ప్రయత్నించినా తను ఏమీచెయ్యలేకపోయింది. ఇండియాలో వున్నప్పుడు ఎప్పుడైనా సరదాకి తాగేవాడు. మధు ఆవిషయం పెళ్ళికిముందే చాలా 'సిన్సియర్' గా తనకు చెప్పాడు. ఇలా అతను ఆల్కహాలిక్‌గా మారిపోతాడనీ, తన వివాహం విచ్ఛిన్నం అవుతుందనీ ఎప్పుడూ అనుకోలేదు. అక్కా, బావా స్పాన్సర్ చెయ్యడంతో తామిద్దరూ కెనడా వచ్చారు. భవిష్యత్తు ఎంతోమనోహరంగా వుంటుందని ఊహించారు. అప్పటికే ఇక్కడ ఉద్యోగం దొరకటం కష్టమయింది. అదృష్టవశాత్తూ తనకు ఉద్యోగందొరికింది. అక్కా, బావల మీద ఆధారపడక్కరలేదు కదా! అని తను సంతోషించింది. వేరే ఎపార్ట్‌మెంట్ తీసుకుని కాపురంపెట్టారు.

మధుకి ఏవుద్యోగం నచ్చేదికాదు. అసలు ఏదో ఒకఉద్యోగం దొరకడమే...మహాభాగ్యం అనుకోవటంపోయి ప్రతిదానికీ వంకలుపెట్టేవాడు. తను అటు ఉద్యోగానికివెళ్ళగానే, ఇటు బాటిల్ పట్టుకుని ఇంట్లో సెటిలయ్యేవాడు. తనకి ఉద్యోగంలేకపోవడం, భార్య ఉద్యోగం చెయ్యడంతో అతనిలో ఒకవిధమైన ఇన్‌ఫీరియారిటీకాంప్లెక్స్ మొదలయింది.

'తనకి ఉద్యోగంలేని కారణంగా భార్య తననిగౌరవించదు' అన్నది మధు ఆల్కహాలిక్కవ్వడానికి పునాదిరాయి. తనకు నచ్చని ప్రతివిషయానికీ తాగుడు ఒక సొల్యూషన్‌లాగ భావించేవాడు. తను డబ్బివ్వడానికి నిరాకరించినప్పుడు తనని కొట్టడం, నానాగలభా చేసి, చుట్టుపక్కల వాళ్ళకు తమఇల్లు ఒక సెంటరాఫ్ ఎట్రాక్షన్‌లా చెయ్యడం మొదలుపెట్టాడు. నలుగురి ముందూ పరువునిలబెట్టుకోవాలనేనా తను తాగకూడదని అతనికితెలుసు. ఒక పూర్తి అనామకుడితో తను కాపురంచేస్తున్నట్లే ఫీలవ్వసాగింది తను. తనకి తెలిసిన, తను ప్రేమించిన మధూని ఏదోదయ్యం ఆవహించింది. మళ్ళీ మధు తెలివిగావున్న కొద్దిసేపట్లో తనంటే ప్రేమ వ్యక్తపరిచేవాడు. తనప్రవర్తనకు సిగ్గుపడేవాడు. రెండురకాల ప్రవృత్తులున్నమనిషితో బ్రతకడం చాలాకష్టమైంది. అక్కా, బావ ఏమీచెయ్యలేకపోయారు.

"ఇక్కడికి అనవసరంగా తీసుకువచ్చాం. మంచి భవిష్యత్తు మాట ఎలా వున్నా, జీవితం సర్వ నాశనమైంది." అని వాపోయారు.

తన చదువు, తెలివితో మధుని మామూలుమనిషిని చెయ్యాలని అనుకుంది. తను సోషల్ వర్కర్‌స్నీ, ఫేమిలీకౌన్సిలర్‌స్నీ, అందరినీ కలిసి తనకొచ్చిన కష్టం చెప్పుకుంది. "సరదాగా ఎప్పుడైనా త్రాగడం వేరు. తన కర్తవ్యం మరచిపోయి, రోజంతా త్రాగుతూ, అయినవాళ్ళని నిర్లక్షంచేస్తున్న మధు ఆల్కహాలిక్. అన్ని జబ్బుల్లాగే దానికీ డాక్టర్ల ట్రీట్‌మెంట్ కావాలి. 'ఆల్కహాలిక్ ఎనానిమస్'లో చేరితే మీకుతగిన సపోర్ట్ లభిస్తుంది" అని చెప్పారు. తన పోరుమీద అక్కడికి వెళ్ళడానికి ఒప్పుకున్నాడు మధూ. కానీ...మరునాడే మళ్ళీ మనసుమార్చుకున్నాడు. తనకింక ఓపిక నశించింది. రోజురోజుకీ ఘర్షణ పెరిగింది. తరవాత కొన్నిరోజులు సెపరేట్ అయ్యారు.

చివరకి డివోర్స్ అయ్యింది. అన్నీ ఒకదానివెంబడి మరొకటి వేగంగా జరిగిపోయాయి. మధూ కెనేడియన్ గవర్నమెంటిచ్చే వెల్‌ఫేర్‌మీద బ్రతుకుతున్నాడు. అసలు ఈ ఊళ్ళో ఉన్నాడోలేదో కూడా తెలీదు.

తనుమాత్రం జ్ఞాపకాలభారంతో కృంగిపోతూ, ఓడిపోయినట్టుగా ఫీల్ అవుతోంది. తన చదువూ, తెలివీ ఏమీకూడా తనజీవితాన్ని చక్కపరచుకోవడానికి ఉపయోగపడలేదు. మధూ వెడుతూ... తన బట్టలుతప్పించి ఏమీ తీసుకెళ్ళలేదు. తనుమటుకు ఈ ఎపార్ట్‌మెంట్‌లోనే మిగిలిపోయింది. కొత్తదంపతులుగా కోటికలలతో కాపురం పెట్టారు. ఆ ఇంట్లో సంతోషం ఎక్కువకాలం నిలువలేదు. జీవితం ఊహించని మలుపుతిరిగింది.

* * * * * * * * * * *

చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంటూ కిటికీలోంచి బయటకుచూసింది సుజాత. ఇరవయ్యవ అంతస్తునుండి కార్లన్నీ చీమలబారుల్లా కనిపిస్తున్నాయి. వేగంగా గాలివీచడంతో చెట్లన్నీ ఊగుతున్నాయి. సుజాతమనస్సులాగే బయటవాతావరణం అల్లకల్లోలంగా వుంది.

తలుపులోంచి పేపరుపడిన చప్పుడుకి ఆలోచనలుమాని వెళ్ళి పేపరుతీసుకుంది సుజాత. తనకి అత్యంతప్రియమైన యాన్ లాండర్స్ కాలమ్‌కోసం చూసింది. ఎవరో తనలాంటి పరిస్థితిలోనే వుండి జ్ఞాపకాల వేడిలో కృంగి కృశించిపోతున్న ఒకవనితకు సలహా ఇస్తూ ఇలా వ్రాసింది.

"ఒక పదిరోజులపాటు అన్నీ తలచుకుని
తనివితీరా ఏడు. ఆ తరవాత ఆ జ్ఞాపకాలు
కలిగించే వస్తువులన్నీ కంటికి కనపడకుండా చేసుకో
నీవున్న పరిసరాలను విడిచివెళ్ళిపో.
పాత జీవితానికీ, పాత జ్ఞాపకాలకీ సమాధికట్టి
కొత్తజీవితం ప్రారంభించడానికి ప్రతిజ్ఞకట్టు.
ఒక్కవ్యక్తి కృషితోనే ఏవివాహం నిలబడదు."

ఏదో కర్తవ్యం గోచరించినట్లుగా అనిపించింది సుజాతకు. గబగబా తనకు బాధకలిగించే వస్తువులన్నిటినీ ఒక బ్యాగ్‌లో వేసి పడేయడానికి నిశ్చయించుకుంది సుజాత. పాత జ్ఞాపకాలకి 'సమాధి' కట్టి, ధైర్యంతో కొత్తజీవితాన్ని ప్రారంభించాలని ధృడనిశ్చయానికి వచ్చింది

....... (అయిపోయిందా???)




## భూతదయాసదయా

మాండ్ — మిశ్ర (ఆది)

భూతదయాసదయా దయార్ద్రహృదయా
భారము నీదయా...నా భారము నీదయా...
।భూతదయా।

కోరికె బంధము...మనసే బంధము
అన్నీ బంధములే...అన్నీ బంధములే
।భూతదయా।

ఏది పుణ్యము...ఏది పాపము
అన్నీ బంధములే ద్వంద్వములన్నీ బంధములే
।భూతదయా।

దేహము నేనా...దేహిని నేనా
సందియమాయెనే నే బందీనైతినే...
। భూతదయా।

'నేను' 'నాది' అనెడి మోహము
వీడనెలేదయా...బాబా...వీడనెలేదయా
।భూతదయా।

ఏ విధముగా నిను చేరగలనో
ఎన్నడు నిను నే చేరగలనో
తెన్ను తెలియదయా
దయామయ
దారి ఏదయా... ।భూతదయా।

మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*


# FIND OUT SOMETHING YOU'VE NEVER KNOWN ABOUT YOUR MUTUAL FUNDS: HOW THEY'VE DONE FOR YOU.

Our new Mutual Fund Evaluation Service can show you how your mutual funds are *really* doing. Just answer a few questions about your funds, and you'll receive a personalized report revealing your approximate rate of return, including the effect of every transaction. It's something you won't find on most mutual fund statements. Or learn from any other single source.

Our objective month-end data (from CDA Investment Technologies, Inc.) will also show you whether you're exposed to more risk than you'd like—or less than you're willing to take.

The service covers over 2100 funds. And it's free. Call the number below and ask for your personalized evaluation.

**CALL (800) 457 - 5646**

**SHEARSON LEHMAN BROTHERS**

You can get there from here.℠

AMERICAN EXPRESS

Evaluations may be prepared only for current shareholders of a registered mutual fund. ©1992 Shearson Lehman Brothers Inc. Member SIPC.

NRI
Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing
## ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ____________________

Address: ____________________

City: __________ State: __________ Zip: __________

Telephone (Day): __________ (Home): __________

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

# తప్పులెన్ను వారు...

పిప్పళ్ల సూర్య ప్రకాశరావు



**అది పెళ్లి కూడా? లేక పిండా కూడా?**

**నేనెపుడూ తినలేదు అటువంటి భోజనం. బయట పడేస్తే ఆ కూడు** కుక్కలు కూడా ముట్టవు. ఒక్కగానొక్క కొడుకు పెళ్లి ఘనంగా చేయవల్సింది.

పిల్చినవాళ్ళందర్నీ కలుపుకుంటే మహావుంటే వందమంది వుంటారు. వాళ్లకయినా సరైన భోజనం పెట్టకపోతే ఎలా ?

మళ్లా పేరుకు పేద్ద డాక్టరు ... సుబ్బ రామయ్యగారు చిరాగ్గా కదిలారు.

"నేను నోరువిడిచి పులిహోర మరోసారి పట్రావోయ్ అన్నాను. పులిహోర మారుకి లేదండి అని నిర్మొహమాటంగా చెప్పాడా వడ్డించే పెద్ద మనిషి" జానకమ్మ అందుకుంది.

"అవ్వ అది పెరుగా ? మజ్జిగనీళ్లంటే సరిపోతుంది. పోనీ రిసెప్షన్ చూద్దురూ. పెద్ద కప్పుల్లో కొంచెం టీ పోసి నాల్గంటే నాల్గు పకోడీలు ప్లేట్లో పెట్టారు.

గెస్టుల నదుపాయాలు వాళ్ల కెందుకండీ ! ఎవడు ఏం బహూమతి తెచ్చాడా అని చూసుకోవడం తోనే సరిపోయింది వాడికి.

అంత సంపాదించాడు. ఏం చేసుకుంటాడు ? నెత్తిన పెట్టుకుని వెళతాడా ?

– పిసినారివెధవని... పిసినారివెధవని... వీణ్ణి చూస్తుంటే నవాబుగారొకరు గుర్తుకొస్తున్నారు."

"నవాబుగారా ? ఆయనెవరండి ?" జానకమ్మ భర్త నడిగింది.

"అప్పట్లో ఆయన ప్రపంచంలోని ధన వంతుల్లో ఒకడు. కోట్లానుకోట్లు ఖజానాలో మూలుగుతున్నా చిరిగిపోయిన కురచ పైజామా, మాసిన టోపీ, పాదా లాల్చీతో వుండేవాడట. ఆయన ఒక టోపీని ముప్ఫయి సంవత్సరాలు వాడేరట !

చివరికాయన ఎంత చిన్నవాడు పోయినాసరే ఏమైనా ఇస్తారని చచ్చినవాళ్లింటికి పనిగట్టుకుని వెళ్లేవాడట !

ఎంత కూడబెడితేనే కూడా ఏమైనా పట్టుకు వెళ్లాడా ?

పూచికపుల్ల కూడా పట్టుకువెళ్లలేదు !"

"పోనీ బంధువులంతమంది వచ్చారు. ఎవరి కైనా బట్టలు పెట్టారా ? కనీసం ఒక్క జాకెట్టు ముక్కకూడా..." జానకమ్మ వేళ్ళు విరిచింది.

"అయినా వాడు వట్టి వాజమ్మ. పెళ్లాం ఎంతంటే అంత."

"అవునండీ నేనూ చూసాను. కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిల్చునే రకం. ఆవిడదే పెత్తనమంతా !"

"కారాపితే బాగుణ్ను. సిగరెట్లు తెచ్చుకోవాలి."

"అక్కర్లేదు. బెజవాడలో తీసుకోవచ్చు. మరేం ఫర్వాలేదు." కస్సుమంది జానకమ్మ.

"అవును. బెజవాడలోనే తీసుకోవచ్చు. అక్కర్లేదు." అని మరి కిక్కురుమన్లేదు సుబ్బరామయ్యగారు !

బెజవాడ వచ్చింది.

సుబ్బరామయ్య దంపతులు దిగిపోయారు.

* * *

"చూసారా మాష్టారూ. పాపం సుబ్బరామయ్య గారు బెజవాడ వచ్చేవర్కూ సిగరెట్టు తాగలేదు. పాపం ఆవిడ చెప్పేవర్కూ సిగరెట్టేం ఖర్మ మంచి నీళ్లు కూడా ముట్టడు."

"మనం అడక్కుండానే ఎవడైనా నేను పెళ్లాం మాటలు వినను అన్నాడనుకోండి. అంటే ఇంట్లో పెళ్లాం అంటే వణుకుడన్నమాట !

ఎవరన్నారో నాకు తెలియదుగాని పెళ్లయిన ప్రతీ వెధవా పెళ్లాం మాటలు వింటాడు. ఎటొచ్చీ ఏ మోతాదులో వింటాడూ అనే దాంట్లోనే తేడా !"

"ఇపుడు దిగినాయన సంగతేనా మీరు చెపుతూంట. ఎవరండాయన" నారాయణమూర్తి మాష్టారు అడిగారు.

"ఆయనాండి. రిటైర్డ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుబ్బరామయ్యగారు. పెన్షన్ యీయన పుచ్చుకుంటున్నా అందరి దృష్టిలో పన్జేసింది మాత్రం వాళ్లావిడే. అటువంటాయన డాక్టరుగార్ని పెళ్లాం చేతికింద వెధవని అంటున్నాడు. పరువింద గింజకు తన కిందున్న నలుపు తెలియదట !

డాక్టరుగార్ని పిసినారి పిసినారని తెగ తిట్టి పోసాడు. కాని ఆయనే అసలైన పిసినారి.

కొడుకు లిద్దరి పెళ్లి కోడళ్ల మొహాలు చూసి చేయలేదు. వాళ్ళు పట్టుకొచ్చే కట్నాలు చూసి చేసాడు. అందుకే జర్మనీ వెళ్లిన మొదటి కొడుకు పెళ్లాన్ని ఇండియాలో వదిలి అక్కడే వుండిపోయాడు. రెండోవాడి పెళ్లాం అవిటిది. అందుకనే లక్షకుపైగా గుంజాడు. సరే కూతురికి కట్నం యివ్వాల్సివస్తుందని మేనరికం అనే వంకతో గుమాస్తాకి కట్టబెట్టాడు. కొడుకులు పట్టుకొచ్చిన కట్నమంతా పెళ్లాం పేర వేసాడు.

ఈయనగారింట్లో పెళ్లి ఖర్చు అంతా ఎవరి దండీ ? కంట్రాక్టర్లది. ఆఖరికి కంట్రాక్టర్లు పంపిన అరిటాకులు, పెరుగు పెళ్లిలో మిగిలిపోతే పక్క వూరి హోటళ్లలో అమ్మించి డబ్బు చేసు కున్నాడు.

పెట్రోల్ బంక్ –

పర్సు తీసి రాంమూర్తి డబ్బిస్తూ కుర్రాడితో మిగతాది తర్వాత యిస్తానంటున్నాడు.

"నాకు తెల్దు బాబు. ఆయన నన్నట్టుకుని నానా బూతులు తిడతాడు. పెట్రోలు పోయించే ముందు చూసుకోవాలి బాబూ."

"ఏమైందండీ ?" మాష్టారడిగారు.

"ఏమీలేదు మాష్టారూ. పది రూపాయలదాకా తక్కువైంది."

పది రూపాయలు తక్కువైందా ?

కంట్రాక్టర్ రాంమూర్తి దగ్గర పా రూపాయలు తక్కువయ్యాయి !

అందులోకి పాపం రాత్రంతా పెళ్లిలో వాళ్లో పేకాడి వేయి రూపాయలదాకా గెల్చు కున్నాడు !

మొత్తానికి టికెట్ ఖర్చులు వసూలు చేసే స్తున్నాడన్నమాట !

డాక్టరుగారు తను వద్దు వద్దు అంటుండ గానే "ఒరేయ్ రాంమూర్తి మాష్టారిని దార్లో దించేయరా. అలాగే వెళ్లాలిగదరా నువ్వు" అన్నారు.

రండి మాష్టారూ రండని రాంమూర్తి కూర్చో బెట్టుకుంటే, బడిపంతుల్ని గౌరవించే మాటకో కోటికో వున్నవాళ్లలో రాంమూర్తి ఒకడని తను మురిసిపోయాడు.

"ఇదిగోండి. ఏమిటి ఆలోచిస్తున్నారు ? పెళ్లికొడుకు, పెళ్లికూతురు దణ్ణాలు పెట్టగా, యివ్వగా మిగిలింది పదిహేనని" చెంగు ముడి విప్పి అందించింది భర్త నారాయణమూర్తి మేష్టారుకి, సుగుణమ్మ.

"నా దగ్గరుండండి. తీసుకోండి" అన్నారు మాష్టారు.

వద్దంటూనే తీసుకొని, కుర్రాడికి డబ్బులిచ్చి, కారు స్టార్ట్ చేసాడు రాంమూర్తి.

"అసలు సుబ్బరామయ్యగారి తమ్ముడు బెజవాడ లోనే వున్నారు. ఆయనకు ఆరుగురు పిల్లలు. కనీసం ఆరు రూపాయిలైన పిల్లల కివ్వవల్సివస్తుందని ఆయన ఇంట్లో దిగరు. ఇపుడాయన మరో స్నేహితుడి యింట్లో. అంత పిసినారి ఆయన...

# Sari Emporium
# &
# Sona Jewellers

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

## JYOTHI SILKS & JEWELS
**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

## ALSO

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.
తెలుగు కళా సమితి


Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

__________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH __________ __________
__________ __________

ADDRESS: __________ No. Street

__________ City __________ State/Zip Code

PHONE: __________ Home __________ Office

OCCUPATION: __________ Member's __________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code________________




మా కాలనీలో మా ఇరుగు పొరుగు నున్న కేప్టన్ సుంద్రరావు, డిప్యూటీ కలెక్టర్ ధర్మారావు, ఇంజనీరు మహేంద్రనాథ్, పోలీస్ ఇన్స్పెక్టర్ శాయినాథ్ మరియు కాంట్రాక్టరు కరీ సాహెబ్‌గార్లకు నేనంటే లోలోపల మంట. అందుకు కారణం - నేను ఏనాది ఎరుకలయ్యను మా ఆవరణలో కాస్తంత చోటిచ్చి ఓ కొట్టం వేసు కొని కాపురముండమన్నానని. మన మెంత మన డిగ్నిటీ ఎంత అన్నధోరణి లోనే వుంటారువారు.

ఎరుకలయ్య, అతడి భార్య మారెమ్మ కష్ట జీవులు. వారికి యిద్దరు పిల్లలు కాగానే ఈ దేశ శ్రేయస్సుకోసం ఆపరేషన్ చేయించుకొన్న ఉత్తమ పౌరులనవచ్చు. అదే సుంద్రరావు, ధర్మారావు, మహేంద్రనాథ్, శాయినాథ్, కరీమ్ సాహెబ్‌గార్లు అందరికీ ఐదు, ఆరు, ఏడు సంఖ్యల్ని మించిన సంతానమే వుంది. మా విషయం అందుకు భిన్నం. మేమెన్ని గుళ్ళ గోపురాలకు మొక్కినా పిల్లలు కాలేదు. చిన్నప్పటించి మా వద్ద పెరిగిన మా అన్నయ్య కుమార్తె అన్నపూర్ణ మాత్రం మావద్దనే వుంటోంది ఆ లోటు తీరుస్తూ!

ఎరుకలయ్య దంపతులు మొదట్లో వేపల్ని యంద్రకాయల్ని పట్టి అమ్మేవారు. ఒక్కోరోజు అవి గిట్టుబాటు కాక పస్తులుండేవారు. అది చూసి నేను అతడికి బజారు పనులప్పగించాను. వంద కిలోల బియ్యపుబస్తాను అవలీలగా భుజాల కెత్తుకొని మండీల నుండి దుకాణాలకు మోస్తుంటాడతడు. బస్తాకు అర్ధరూపాయి చొప్పున యిరవై బస్తాల పైనే మోసేసి రోజుకి పది పన్నెండు రూపాయిల్ని కళ్ల చూసేలా చేశాను. మా ఆవిడ మాలతి మారెమ్మకు కొన్ని యిళ్ల పాచి పనులు అప్పగించింది. ఆవిడ సైతం నెలకు వంద రూపాయలు గిట్టించు కొంటుంది. ఎరికలయ్య కెలాంటి దుర్గుణాలు లేవు. బీడి కూడా ముట్టడతడు. ప్రొద్దునే సద్ది తాగేస్తారు వాళ్ళు. మధ్యాహ్న సాయంత్రాలు సంగటి రొట్టెలు ఇళ్లనుండి తెచ్చుకొన్న సాధకాలతో సరి పుచ్చుకొంటుంటారు. ప్రతి ఆదివారం రెండేసి మూడేసి సినిమాల్ని చూసేస్తుంటారు.

కేప్టన్ సుంద్రరావు బాదుగలు సంపాదించేందుకు హవేలీలు ఒకొక్కటే కట్టిస్తూండే మా

వీధిలోకి ఒక హవేలీలో రామ్‌లాల్ వచ్చి చేరాడు. అతడి భార్య ధనమ్మ. వారికిద్దరు పిల్లలు. వాళ్లు కాన్వెంటులో చదువులు చదువుతున్నారు. ఎక్కడో ట్రంకు రోడ్డు మీద టీ బంకు పెట్టుకొన్న రామ్‌లాల్ బాగానే సంపాదిస్తుండే వాడు. అతడ్ని ఆ స్థలం యజమాని ఖాళీ చెయ్యమనడంతో అతడిక్కడి కొచ్చి చేరి చేరువనున్న అప్సర థియేటర్ వద్ద పెట్టాడు. కానీ ట్రంకు రోడ్డు మీద వుండిన గిరాకీ యిక్కడ లేక పోయింది. నష్టాలు రా బట్టాయి. పిల్లలా? కాన్వెంటులో చదివే వారైరి. ఇక లాభం లేద నుకొని బొంబాయి హార్బర్‌లో పని చేసి నీకు డబ్బు పంపుతానని ఒకరాత్రి బొంబాయి మెయిలెక్కి వెళ్లి పోయాడు రామ్‌లాల్. ధనమ్మ పెద్ద జుట్టు విశాల నేత్రాలు, తెల్లటి తెలుపుతో బాగా నాజూకుగా అందంగా వుంటుంది. ఆమెను చూస్తే కష్టమంటే ఎలాంటిదో తెలియని మనిషిలా కన్పిస్తుంది. అయితే పిల్లల చదువులు ఆగిపోగూడదు కదా. అందుకుని ఇంట్లో చిన్న అంగడి పెట్టుకొన్నది. ఇంటి ముందు పెనం పెట్టి దోశలు వేస్తోంది. ఎలాగో తంటాలు పడుతోంది. వీధిలో అందర్నీ నవ్వుతో పలుకరిస్తూ మంచిగా వుంటోంది. మా ఆవిడను వొదినా అంటూ, నన్ను అన్నయ్య అంటూ తన కష్టసుఖాలు చెప్పుకొంటూంటుంది ధనమ్మ. ఆవిడను చూస్తే మా కాలనీలో మాకేగాక అందరికీ యిష్టమే. ఆదివారాలు అంతా కలుస్తుంటాము. కేప్టన్ సుందర్రావు తన మిలటరీ అనుభవాలు గొప్పగా చెప్పుకొంటుంటాడు. పూంచ్ రంగంలో తను సేనలనెలా నడిపిందీ, టాంకులతో పాకిస్తాన్ సేనల్ని ఎలా దెబ్బ తీసిందీ పేము కుర్చీలో కూర్చొని పెద్దగా నవ్వుతూ మీసాలు మెలేస్తూ చెబుతుంటాడు. ముఖ్యంగా ధనమ్మ వినాలని అతడి ఆరాటం. డిప్యూటీ కలెక్టరు ధర్మారావు తన ఎదుట చేతులు కట్టుకునిల్చొన్న జవాన్లు గుమస్తాల ఎదురుగా అట్టహాసాలొలుక బోస్తూ గొప్పలు చెబుతుంటాడు. ఇంజనీరు మహేంద్రనాథ్ తన గొప్పలు తనూ చెబుతూనే వుంటాడు. ఇన్స్‌పెక్టర్ శాయినాథ్ తన గొప్పను తన ఎదురుగా శాల్యూట్ చేసి నిల్చొన్న ఆర్డర్లీలను, పోలీసులను బండబూతులు తిడుతూ చాటుకొంటాడు. ఇదే ఇహా కంట్రాక్టర్ కరీమ్ సాహెబ్ తను రోడ్లు వేసే కంట్రాక్టు పనుల్ని ఎంతో నిజాయితీతో చేస్తుంటానని చెప్తాడు. అరణ్యాలలో కొత్త రోడ్లు వేస్తున్నప్పుడు ఎదురయ్యే ప్రమాదాల్ని వింత వింత కథల్లా చెబుతుంటాడు. ఎన్నో క్రూరమృగాల్ని, రకరకాల పాముల్ని ఇట్టేపట్టి అట్టే చంపేస్తుండేవాడినని చెబుతుంటాడు. ఒకసారి ఒక పెద్ద కొండ శిలువ రోడ్డు కడ్డంగా పడుకొందట. దాన్ని అవతలకి తోలటానికి అక్కడి ఇంజనీర్లకు గానీ, మేస్త్రీలకుగానీ కూలీలకుగానీ దమ్ముల్లేక పోయాయట. అప్పుడు తను ఒక పెద్ద కట్టెతో దాన్ని ఎత్తి అవతలకి కుదేసే సరికి అది అల్లా మియా అంటూ పరుగెత్తి పోయిందిట. అతడు సైతం మహా పటాటోపంగా ధనమ్మకు విన బడేలా గడ్డం నివురుకొంటూ టోపి సర్దుకొంటూ చెప్పుకు పోతుంటాడు. నేను విద్యుచ్ఛక్తి శాఖ లోని ఒక అనామక యు.డి.సి. క్లర్కుని. వారితో పోలిస్తే నేను నథింగ్ అనే చెప్పాలి. ఎటొచ్చీ వాళ్లు పై అంతస్తులవాళ్లు కాబట్టి వాళ్లేం చెబు తున్నా నవ్వుతూ మౌనంగా వినడం నా వంతు. ఆ రోజు ఆదివారమైనా నేను రైల్వే కోడూరు క్యాంపు వెళ్లాల్సి వచ్చి రాత్రి ఎనిమిదింటికి ఇల్లు చేరగానే మా అన్నపూర్ణ ఉత్సాహం ఉరకలు వేస్తూ ఎదురొచ్చి "బాబాయ్! ఇహాళ ఒక అద్భుతవింత జరిగింది" అంది. "ఏందమ్మా అది" అన్నాను నేను నవ్వుతూ. మా ఆవిడ కూడా నవ్వుతూ వచ్చి---

"మన ధనమ్మ హవేలీ ప్రక్కన పునాది రాళ్ల గుట్ట లేదూ?" అంది.

"అవును వుందీ?" అన్నాను నేను. "ఆ రాళ్ల సందుల్లోంచి ఓ పాము కదలాడుతోంటే ధనమ్మ చూసి కెవ్వున కేకసి కేప్టన్ సుందర్రావుతో మొరపెట్టు కొంది. సుందర్రావు పెద్ద వీరుడిలా ఓ కట్టె తీసుకొచ్చి రాళ్లలోకి తొంగి చూసి "అమ్మో! అది నాగు పాము" అన్నాడు. ఇంతలో ధర్మారావు గారొచ్చి కళ్లద్దాల్లోంచి తేరిపార జూసి "అవునయ్యోయ్! బుసలు కూడా కొడుతూంది" అన్నాడు. సుందర్రావు నసుగుతూ-- "ఎందుకైనా మంచిది కంట్రాక్టరు కరీమ్‌నిలా పిలవ్వయ్యా, ఆయన ఎన్నో పాముల్ని కొండ శిలవల్నీ చంపేశానంటుంటాడు కదా?" అన్నాడు. కరీమ్ సాహెబ్ లుంగీతో గడ్డం నివురు కొంటూ వచ్చి వొంగి దాన్ని గమనించి -- "ఇది నిజంగా నాగుపామే నండీ. కట్టెలతో కొడితే తప్పించుకు పారిపోయి మన పై పగబట్టి వరసగా అందర్నీ చంపెయ్యగలదు." అంటూ "సార్! ఇన్స్‌పెక్టర్ సాబ్! మీరు పిస్టల్ తీసుకొచ్చి దాన్ని ఒకే షాట్‌తో సఫా చెయ్యండి సాబ్" అన్నాడు.

ఇన్స్‌పెక్టర్ శాయ్‌నాథ్ పిస్టల్ తోనే వొచ్చాడక్కడి. దాన్ని పరికించి చూశాడు. "చూడండీ! నేను పిస్టల్‌తో దాన్ని కాల్చగలను. నోడౌట్. కానీ అది నాగుపాము. మాకు నాగ ప్రతిష్ట వుంది. రండి రండి అందరూ దూరం వచ్చెయ్యండి. దానంతకదే వెళ్ళిపోతుంది" అనేశాడు.

అందుకు ధనమ్మ విలపించింది. "బాబూ! వొంటరి మనిషిని నాగతేంగాను!!" అప్పుడే నేను ధనమ్మ వెనక చేరి ధైర్యం చెప్పాను. అప్పుడే మేట్నీ కెళ్లి వచ్చిన ఏనాది ఎరికలయ్యకు చెప్పాను విషయం.

అతడు వెంటనే "పదండమ్మా" అంటూ చేతిలో ఏ ఆయుధం లేకుండానే వచ్చి పునాది రాయిని అవతలకే తోసి చూశాడు. పాము కదులుతోంది. ఎరికలయ్య అవలీలగా దాన్ని చేత్తో పట్టి గిరగిరా తిప్పి రాతికేసి కొట్టాడు. దాని తలపగిలి రక్తశిక్తమైంది. వెంటనే దాన్ని నేలమీద పడేశాడు. అది ఒకటి రెండు చావు మెలికలతో ప్రాణాలు విడిచింది. ధనమ్మ గొప్పవూరట పొందింది. అంతా సైలెంట్ స్పెక్టేటర్సులాగా నిల్చొన్నారు.

"నాయనా ఎరికలయ్యా! అదేం పాము?" అన్నాను నేను.

"అమ్మగారూ! అదొట్టి నీరు గట్టు పావండీ" అన్నాడతడు. తనపనైపోయినట్టు వెళ్లిపోతూ" అని ముగించింది మా ఆవిడ. ●

---

తప్పు చెన్నువారు...... ముగింపు

సిగ్గు లేకుండా డాక్టరుగార్ని... ..."

రాంమూర్తి చెపుతూనేవున్నాడు, మధ్యలో మాష్టారు అందుకొని "తమ ఎన్ని తప్పులు చేసినా తనని తప్ప మిగతావాళ్లందర్నీ విమర్శించుతాడు మనిషి! అదే అతనిలో గొప్పతనం మరి!

వీళ్లకున్న వేళ్లన్నీ యితరులవైపే చూపుతాయి. ప్రజలకు తాము మంచి కొంచెమైనా చేయక పోయినా, ప్రభుత్వం ఏమి చేసినా ఎప్పుడూ విమర్శించే ప్రతిపక్షం లాంటివాళ్లు వీళ్లు!

బురదలో బెడ్డ వేస్తే అది అందరిమీదా చిందుతుంది.

ఇతరులమీద పేడముద్దలు కొడితే మన చేయీ పాడవుతుంది.

విమర్శ అనేది పెంపుడు జంతువు లాంటిది. తిరిగి తిరిగి మనింటికే వస్తుందని ఎవరో చెప్పారు!

అయినా —

డాక్టర్ జాన్సన్ ఏమన్నాడో తెల్సాండీ? "దేవుడంతటివాడే మనిషి చచ్చేవర్కూ వాడి మంచి చెడ్డల గురించి మాట్లాడడు. మరి మనిషి బతికుండగా వాడెంత చెడ్డవాడైనా విమర్శించడానికి నువ్వూ నేనూ ఎవరం?" అని.

బాగా చెప్పాడు కదాండీ!" నారాయణమూర్తి గారు అడిగారు, రాంమూర్తిని.

రాంమూర్తి మరింక మాట్లాడలేదు. ఏమను కున్నాడో మరి!

Plan Your Future With

# IDS Financial Services

## For all your financial needs

Personal Financial Plans
Mutual Funds, Securities Services
College Savings Plans
Life Insurance
Disability Insurance
Tax Planning & Estate Planning
KEOGHs and Profit Sharing Programs
401 K programs, IRAs, Pension Programs
Individual and Group Health Care

For a complimentary discussion of
YOUR NEEDS

Contact

**Sekhar Vemparala**
(800) 437-8526, (201) 797-2700

IDS
An American Express company

AMERICAN EXPRESS ®

River Drive Center II
Elmwood Park, NJ 07407

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents